నవతెలంగాణ

1

వరంగల్

బుధవారం డిసెంబర్ 04, 2024 www.navatelangana.com



పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

కలెక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి

పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రాంకిషన్, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్‌నాయక్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలలో కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గాను మంగళవారం జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారన్నారు. ఉద్యోగులుగా తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలని వారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, పంచాయతీ కార్యదర్శుల జిల్లా కార్యదర్శి దయ్యాల సదానందం, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అసోసియేట్ అధ్యక్షులు కల్లేపు సదానందం, టీఎన్జీవోస్ జిల్లా నాయకులు రామకృష్ణ, గణేష్, పంచాయతీ కార్యదర్శులు సంఘ నాయకులు కిరణ్, రాజు, విజేందర్, వీరేష్, సురేష్, అనిల్, అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

రైతులను అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో లేక, పండించిన పంటను కొనుగోలు చేసే నాధుడు లేక, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రైతన్నలు అతలాకుతలం కావడంతోపాటు, పండించిన ధాన్యాన్ని ఆరబోసే క్రమంలో వర్షాలు పడి ధాన్యం తడిసి రైతు నష్టపోతున్నా కనీసం అధికార పార్టీ ప్రతినిధులు కన్నెత్తి చూసినా దాఖలు లేవని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రైతన్నలకు అండగా నిలబడి వారి సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు బాసటగా నిలబడి నష్టపరిహారాన్ని అందించిందని గుర్తు చేశారు. అధికార పార్టీ నాయకులు గ్రామాలలో మొఖం చూపించలేని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామాలలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజలు నమ్మి అధికారం అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం ఏర్పడిందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం కావస్తున్నా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి పనులను కరపత్రంపై చూపి గడపగడపకు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ లతోపాటు క్లస్టర్ బాధ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమ్మెకు సిద్ధంగా ఉండాలి



నవతెలంగాణ-పర్వతగిరి

టీఎస్ ఎస్ఎ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉద్యోగుల సమ్మెకు అందరూ సిద్ధంగా ఉండాలని టీఎస్ ఎస్ఎ జాక్ ఉద్యోగులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల తెలంగాణ రాష్ట్ర జాక్ కమిటీ నిర్ణయం మేరకు డిసెంబర్ 9 నుండి చేపట్టనున్న నిరవధిక సమ్మె నోటీసును పర్వతగిరి టిఎస్ ఎస్ఎ జాక్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డికి మంగళవారం సమ్మె నోటీసును వారు అందజేశారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల టీఎస్ ఎస్ఎ జాక్ నాయకులు మాట్లాడుతూ ఎస్ఎస్ఎ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, మినిమం టైమ్ స్కేల్ తదితర డిమాండ్లతో ఈనెల 6,7 తేదీలలో జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రాని పక్షంలో 9 వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగనున్నట్లు తెలిపారు. ఈ సమ్మెలో సమగ్ర శిక్ష అభియాన్ కింద పనిచేయుచున్న ఎంఆర్సీ ఉద్యోగులు, కాంప్లెక్స్ స్థాయిల్లో పని చేయుచున్న సీఆర్పీలు, పార్ట్ టైం టీచర్‌లు, కేజీబీవిల్లో పనిచేస్తున్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ అందరూ ఈ సమ్మెలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా కేంద్రంలో గత సంవత్సరంలో నిర్వహించిన ధర్నా శిబిరానికి హాజరై మద్దతు తెలిపి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులవి న్యాయమైన డిమాండ్లని, తాము అధికారంలోకి వస్తే తప్పనిసరిగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల డిమాండ్లను కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎస్ఎస్ఎ ఉద్యోగులు ప్రవీణ్, శ్రీనివాస్, లోకేష్, అశోక్, శిల్ప, జయరాజ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలో తరగతులు ప్రారంభం

నవతెలంగాణ -నర్సంపేట

నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తరగతులు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.మోహన్ దాస్ తెలిపారు. కళాశాలలో 50 విద్యార్థులకు గానూ బాలుర హాస్టల్ లో 14 మంది, బాలికల హాస్టల్ లో 26 మంది అడ్మిషన్‌లు అయినట్లు చెప్పారు. మిగిలిన విద్యార్థులు కూడా త్వరలో జాయిన్ కానున్నారని వారికి అన్ని వసతులు కల్పించామని తెలిపారు. ఈసందర్భంగా వివిధ విభాగాలకు చెందిన హెచ్‌వోడీలు, ఫ్యాకల్టీ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నాగరాజును కలిసిన అభివృద్ధి కమిటీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మంగళవారం ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. 14వ డివిజన్‌లో మంగళవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే నాగరాజును బాలాజీ నగర్ జంక్షన్‌లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, ఎన్టీఆర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్‌ల ఆధ్వర్యంలో మర్యా దపూర్వకంగా కలిసి పూలబోకే, అందించి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ గ్రామ అభివృద్ధికి సహకరించాలని అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కోరగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపెల్లి యాదగిరి, ఈర్ల రాజు, కోశాధికారి కర్రు రాజేందర్, ఉపాధ్యక్షుడు బొల్లం రవి, గౌరవాధ్యక్షుడు పిట్ట నగేష్, సహాయ కార్యదర్శులు ల్యాగల భిక్షపతి, చెరుకు హరిబాబు ఆర్గనైజర్ ఉబిది సారంగం, సభ్యులు కొమ్ము వినయ్, గోదాసి పూర్ణచందర్, కస్తూరి భరత్, బొజ్జ కిరణ్, తీగల సాయిరాంలు పాల్గొన్నారు.

అప్పులను అధిగమిస్తూ సంక్షేమ పథకాలు అమలు..

ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-నర్సంపేట

అప్పులను అధిగమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజనీకిషన్ అధ్యతన నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలలో మూడవరోజు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా చేసిందన్నారు. దాని నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అధిగమించి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. గృహజ్యోతి, మహాలక్ష్మి, ఉచిత గ్యాస్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు రూ. 500 మద్దతు ధర, ఒక్క సంవత్సర పాలనలోనే వేలాది ఉద్యోగాలు ఇచ్చామని, 22 శాతం ఉన్న నిరుద్యోగాన్ని 18 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. అతి త్వరలో రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం పైవేవీ పట్టించుకోలేదని, రూ.ఆరున్నర లక్షల కోట్లకు అప్పుచేసి ప్రజలకు మాత్రం తెలంగాణ సంపన్న రాష్ట్రమంటూ అబద్ధాలు చెప్పిందన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉండేదని నేడు ఒకటోతేదీన ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామన్నారు. సంవత్సరకాలం పూర్తి కాకముందే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని వారి పదేళ్ల పాలనలో ఏం సాధించారో వెనకకు తిరిగి చూసుకోవాలని హితవు పలికారు. ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు దొర్లినా, కొన్ని నమోదు కాకపోయినా వాటిని పునర్ దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని, నిజమైన ప్రతి లబ్దిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ది చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపాలిటీ సిబ్బందికి శానిటేషన్ కిట్స్ అందించి, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు పథకాల అమలులో కార్యాలయాల చుట్టూ తిరిగే అవకాశం ఇవ్వలేదని, మీ-సేవా కేంద్రాల వద్ద క్యూలు కట్టాల్సిన అవసరం రానివ్వలేదని, ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుంటి రజిని, కమిషనర్ ఇ.జోన్స్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ విజయ్ కుమార్, పెండెం లక్ష్మి, అంజలి, అడిషనల్ డీఎంహెచ్‌వో, ఎస్-ఎల్ఎఫ్ ఎంఈఓ సారయ్య తదితరులు పాల్గొన్నారు.



గత పాలకుల కన్నా.. సీఎం రేవంత్ సర్కార్ పాలన భేష్..



ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

ప్రజాపాలన విజయోత్సవాలలో 2కే రన్

నవతెలంగాణ-వర్ధన్నపేట

గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేని పనులు తమ ప్రభుత్వం ముఖ్యమంత్రి పరిపాలన 10 నెలల కాలంలోనే చేసి చూపిస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు వర్ధన్నపేట పట్టణంలో ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మున్సిపాలిటీలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థుల కోసం 40శాతం డైట్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి మన సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్కలకు విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయించామన్నారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి తనసొంత నిధులతో వారికి కావాల్సిన కిట్లను అందిస్తామన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు గత పదేళ్లలో విద్యార్థుల కోసం ఒక్క ఆలోచన కూడా చేయాలేదని, ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ఏడాది కాలంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో పదేళ్లలో లేని అభివృద్ధికి నిధులు తీసుకొస్తూ ప్రజలకు అండగా ఉంటున్న తనపై ఆరోపణలు కొందరు చేస్తున్నారని వారి కళ్ళు కనబడకపోతే కంటి పరీక్ష చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ ఆంగోతు అరుణ, కౌన్సిలర్‌లు, మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, డైరెక్టర్లు మున్సిపల్ కమిషనర్, సుధీర్ కుమార్, తహసీల్దార్ విజయసాగర్, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై చందర్, రాజు, మైనారిటీ పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో.. ఘనంగా పట్టణ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-వరంగల్

ప్రజా పాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ దినోత్సవాన్ని (అర్బన్ డే) ఘనంగా నిర్వహించి, జీడబ్ల్యూఎంసి పరిధిలోని 14, 58, 3వ డివిజన్‌లలో దాదాపు రూ. 9కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయి. మంగళవారం ఉదయం కాకతీయ మెడికల్ కళాశాల నుండి బల్దియా ప్రధాన కార్యాలయం వరకు నిర్వహించిన 2 కే రన్ ను గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, బల్దియా కమిషనర్ డాక్టర్‌అశ్విని తానాజీ వాకడేలు జెండా ఊపి ప్రారంభించారు. ఈరన్‌లో బల్దియాకు చెందిన అన్ని శాఖల అధికారులు సిబ్బంది, స్వయం సహాయక సభ్యు లు, మెప్మా సిబ్బంది, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈర్యాలీ కేఎంసీ నుండి ప్రారంభమై ఎంజీఎం జంక్షన్ మీదుగా బల్దియా ప్రధాన కార్యాలయంలో గల ఇండోర్ స్టేడియంకు చేరుకుంది. ఈసందర్భంగా ఎంజీఎం జంక్షన్ వద్ద పారిశుద్ధ్య కార్మికుల విగ్రహాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు ఉమ్మడిగా ఫోటోలు దిగారు. అర్బన్ డే సందర్భంగా ఇండోర్ స్టేడియంలో పారిశుద్ధ్య కార్మికులకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్, కమిషనర్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులకు వైద్యులు షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ విజయ, రజాలి, సురేష్ జోషి, వస్కుల బాబు, బస్వరాజు కుమారస్వామి, రామా తేజస్వి శిరీష్, మామిండ్ల రాజు, సిరంగి సునీల్ కుమార్, తూర్పాటి సులోచన సారయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. కార్యాలయాన్ని మొత్తం కలియ తిరుగుతూ సిబ్బందితో మాట్లాడారు. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వివరాలతో పాటు వారు ఏఏ విధులు నిర్వర్తిస్తున్నారని తహసీల్దార్ ఇక్బాల్‌ను అడిగి తెలుసుకున్నారు. భద్రపరిచిన రికార్డులు, వీడియో కాన్ఫరెన్స్, రిజిస్ట్రేషన్ గదులను పరిశీలించారు. రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ధరణి ప్రక్రియ సక్రమంగా జరపాలన్నారు. అనం తరం కార్యాలయం ఆవరణలో ఉన్న ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చిన ప్రజలను నేరుగా కలిసిన కలెక్టర్ మండల కార్యాలయం సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం ఆవరణలో చాల ఏళ్ల క్రితం నుండి ఉన్న చెట్లను వాటి వివరాలు కనుక్కున్నారు. ఆఫీసు లోకి వచ్చే ప్రజల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ జరిగేలా చూడాలని, అలాగే కార్యాలయం చుట్టూ ఉన్న చెత్త చెదారం తొలగించి పరి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్, డిప్యూటీ తహసీల్దార్ సుమన్, ఏఎస్ఓ వెంకన్న ఆర్ఐ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.



ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నేటి ధర్నాకు ఆశావర్కర్లు తరలిరావాలి

నవతెలంగాణ-రాయపర్తి



గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించే ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనాన్ని చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో నేడు (బుధవారం) వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ లెప్రసీ, పల్స్ పోలియో, టిబి తదితర సర్వేల బకాయి పారితోషికాలు చెల్లించాలని తెలిపారు. ఆశావర్కర్లకు కష్టానికి తగిన వేతనాన్ని ప్రభుత్వాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. అధిక పని భారం ఉన్నప్పటికీ వైద్య సేవలు నిరంతరంఅందిస్తున్నామని తెలిపారు. తదుపరి రాయపర్తి వైద్యాధికారికి వినతి పత్రం అందించారు. ఈసమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, మండల కార్యదర్శి తుమ్మల సాంబయ్య, ఆశాలు చైతన్య, నాగమణి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ప్రశంసా పత్రాలు ప్రధానం..

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో కాకతీయ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, జిల్లా డిజేబుల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి, జిల్లా గ్రామీణాభివృ డీఆర్‌డీవో కౌసల్యాదేవి చేతుల మీదుగా పలువురు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. దివ్యాంగుల సంఘాల ఏర్పాటులో, అధిక రుణాలు అందించడంలో, ఎన్నికల సమయంలో పీడబ్ల్యూడీ సూపర్‌వైజర్‌గా మండలంలో ప్రత్యేక సేవలు అందించిన అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వరయ్య, దివ్యాంగుల శ్రమశక్తి సంఘాలకు ప్రత్యేక పనిదినాలు కల్పించడంలో కృషిచేసిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ వికాస్, దివ్యాంగులైన విధి నిర్వహణలో విశిష్ట సేవలకు పుప్పాల రజిత, ఉప్పరపల్లి వీవోఏ కందుల శరత్ బాబు, ఉపాధి హామీ పథకంలో విశిష్ట సేవలు అందించిన కంప్యూటర్ ఆపరేటర్ రాధమ్మలు ప్రశంసా పత్రాలను అధికారుల చేతుల మీదుగా అందుకున్నారు.



రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి దారుణ హత్య..

కారులో డెడ్ బాడీ కలకలం

పోలీసులకు సమాచారం అందజేసిన స్థానికులు

విచారణ చేపడుతున్న పోలీసులు

నవతెలంగాణ-వరంగల్



హనుమకొండ జిల్లా రంగంపేటలో పదవి విరమణ పొందిన బ్యాంకు ఉద్యోగి డెడ్ బాడీ కారులో ఉండడం కలకలం రేపింది. ఈ ప్రాంతంలో కారులో డెడ్ బాడీ సుమారు ఉదయం 5 గంటలకు నుండే కారు ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు. కారులో డెడ్ బాడీ కనబడటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్, మట్టెవాడ సీఐ గోపిలు హుటాహుటిన రంగంపేటకు చేరుకున్నారు. డీసీపీ సలిమ చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పూటేజీలను పరిశీలించారు. వివిధ ప్రాంతాల నుండి కారులో ఉన్న రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి డెడ్ బాడీని చూడడానికి చాలామంది విచ్చేసి ఎక్కడ హత్య జరిగిందని, ఇక్కడనే ఎందుకు కారును వదిలిపెట్టి వెళ్ళిపోయారని స్థానికులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. కార్ డోర్‌కు పచ్చ గడ్డి ఉండడంతో ఎక్కడో పొలంలో హత్య చేసి ఉండవచ్చని స్థానికులు చర్చించుకున్నారు. దగ్గర మిత్రుడు తెలిపిన వివరాల ప్రకారం మృతుడి కూతురు విదేశాల్లో ఉంటదని, ఆమె సోమవారం రాత్రి ఫోన్ చేస్తే ఫోన్ తన తండ్రి లిఫ్ట్ చేయడం లేదని, తన తండ్రికి దగ్గర మిత్రుడికి ఫోన్ చేసి చెప్పడంతో వీడియో కాల్ చేయగా ఇంట్లో ఫ్యాన్ తిరిగినట్లు ఒక లావుగా ఉన్న వ్యక్తి కనబడ్డాడని పోలీసులకు తెలిపారు. హనుమకొండ జిల్లా శ్రీనగర్‌కు చెందిన వెలుగంటి రామ్మోహన్ కాకతీయ గ్రామీణ బ్యాంక్‌లో బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వర్తించి ఆరు సంవత్సరాల క్రితం పదవి విరమణ పొందారని తెలిపారు. ఈహత్యకు కారణాల కోసం వివిధ కోణాల నుండి పోలీసులు విచారణ చేపడుతున్నారు. పోలీసులు తెలిసిన ప్రాథమిక సమాచారం ప్రకారం శాంత్రో కార్ ఏపీ 36క్యూ 1546లో రామ్ మోహన్ ఆధార్ కార్డు ఉండటం వల్ల వెలిగేటి రామ్‌మోహన్ హనుమకొండ జిల్లా శ్రీనగర్‌కు చెందిన వారని చెప్పారు.

ఫిర్యాదును స్వీకరించిన మట్టెవాడ పోలీసులు

హనుమకొండ జిల్లా రంగంపేటలో కారులో రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి డెడ్ బాడీ ఉండటం కలకలం రేపింది. మట్టెవాడ సీఐ గోపికి ఫిర్యాదును వెలిగేటి రాజగోపాల్ తండ్రి పేరు వెంకటాద్రి (67) కులం పద్మశాలి వృత్తి. రిటైర్డ్ ఎంప్లాయ్. నివాసం తిలక్ రోడ్డు కాశిబుగ్గ అనే అతను ఫిర్యాదు చేశారు. వారి తమ్ముడు అయిన వెలిగేటి రామ్‌మోహన్ తండ్రి పేరు వెంకటాద్రి (62) కులం పద్మశాలి వృత్తి ఏపీజీవీబీ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్. నివాసం శ్రీనగర్ కాలనీ. హనుమకొండ లో ఎవరో గుర్తు తెలియని నేరస్తులు చంపి అతని కారులోనే వెనుక సీటులో పడవేసి అట్టి కారును తీసుకొని వచ్చి కేఎంసీ ఎదురుగా గల ఏకశిలా హోటల్ ప్రక్కన గల్లీలో రంగంపేట ఏరియాలో కారుని పార్క్ చేసి పారిపోయిన క్రమంలో వెలిగేటి రాజగోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నేరస్తులను పట్టుకొనుట గురించి దర్యాప్తు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని మట్టవాడ ఇన్స్‌పెక్టర్ టి.గోపి తెలిపారు.

2కే రన్‌లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం..

విద్యార్థుల కడుపు మాడ్చిన 2కె రన్



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవ సందర్భంగా పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మొక్కుబడిగా 2కె రన్ నిర్వహించారు. మైనారిటీ పాఠశాల విద్యార్థుల తో 2కే రన్ నిర్వహించారు. మంగళవారం వర్ధన్నపేట మున్సిపాలిటీలో స్థానిక మైనారిటీ బాలుర పాఠశాల, కళాశాల విద్యార్థులచే మొక్కుబడిగానే 2కే రన్ నిర్వహించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. పట్టణ కేంద్రంలో 2కే రన్ ప్రజా పాలన విజయోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు. ఉదయం 7.30 గంటలకు ప్రారంభం కావాలి, కాగా ఆలస్యంగా ప్రారంభమైంది. వర్ధన్నపేట మున్సిపాలిటీ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ఈ2కే రన్ ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరై ప్రారంభించారు అనంతరం మున్సిపాలిటీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పలువురు మాట్లాడారు. కార్యక్రమం ముగిసే సరికి 11 గంటలు అయినప్పటికీ విద్యార్థులకు అల్పాహారం లేక 2కె రన్ విద్యార్థుల కడుపు మాడ్చినట్లయింది. నిర్వాహకులు ఎమ్మెల్యే మెప్పు పొందేందుకు మొక్కు బడిగానే నిర్వహించారని పలువురు విమర్శిస్తున్నారు. వర్ధన్నపేట పట్టణంలో ఉన్న వార్డులకు సైతం పూర్తి సమాచారం లేదని, యువతకు పలు పాఠశాల విద్యార్థులకు స్థానికులకు సమాచారం లేదని, మైనారిటీ పాఠశాల విద్యార్థులే లేకుంటే కార్యక్రమం ఫెయిల్ అయ్యేదని పట్టణంలో పలు విమర్శలకు దారితీసింది. 2కే రన్ అనంతరం విద్యార్థులకు కనీసం అల్పాహారం, తాగునీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు అరటిపండ్లతో సరిపెట్టుకున్నారు. మున్సిపాలిటీలో పదిమందికి ముఖ్యులకు మాత్రమే అల్పాహారం ఏర్పాటు చేశారని, మున్సిపల్ సిబ్బంది సైతం హోటల్‌కు వెళ్లి అల్పాహారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపించారు. మున్సిపాలిటీలో కోట్ల నిధులు ఏమవుతున్నాయో కానీ ఉదయం పూట కనీసం విద్యార్థులకు, సిబ్బందిని పట్టించుకో లేదనే ఆరోపణలు మాత్రం వెల్లువెత్తాయి.

పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి

ఎంపీఓ కి వినతి పత్రం



నవతెలంగాణ-ఖానాపురం

గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల పంచాయతీ అధికారికి మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అనంతరం మండల పారిశుద్ధ్య కార్మికుల సంఘం సీఐటీయూ అధ్యక్షులు ఉస్మాన్ పాషా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను పచ్చదనంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. కాని కార్మికుల పూట గడుచుటకు ఇబ్బందికరంగా మారిందని, నెలసరి వేతనాలు అందక కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 6 నెలల వేతనం గ్రామపంచాయతీ సిబ్బందిలకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గ్రామపంచాయతీలలో నిధులు లేకనే సిబ్బందికి వేతనాలు వెసులుబాటు కావట్లేదని తెలిపారు. స్పందించిన ఎంపీఓ సునీల్ సమస్య పరిష్కారానికి కృషిచేసి పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇప్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సుభాన్ బి.వెంకటమ్మ, విజయ్, భిక్షపతి, సుమన్, వీరన్నలతోపాటు పలువురు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
బుధవారం | డిసెంబర్ 04, 2024 | www.navatelangana.com

అవినీతిని తరిమేసి దేశాభ్యుదయానికి పునాదులు వేద్దాం

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

అవినీతిని తరిమేద్దాం దేశాభ్యుదయానికి పునాదులు వేద్దాం, ఎవరైనా లంచం అడిగితే ఇవ్వకండి, ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా మీ ని చేయుటకు లంచం అడిగితే ఏసీబీ టోల్‌ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పిలుపునిచ్చారు. జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని ఏసీబీ వారోత్సవాల్లో భాగంగా ఏసీబీవారి కరపత్రం, పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీబీ వరంగల్ రేంజ్ డీఎస్పీ సాంబయ్య, సీఐ సమ్మయ్య పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని అమలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు బోనేపల్లి రఘుపతిరెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు రైతుల పండించిన సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించి అమలు చేయడమేకాక, ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు బోనెపల్లి రఘుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ప్రగతిసింగారంలో సన్న రకం వరి ధాన్యం పండించిన రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ అయిన సందర్భంగా మంగళవారం సీఎం ఫ్లెక్సీకి కాంగ్రెస్ మండలనాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200యూనిట్ల ఉచితకరెంటు, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించారని గుర్తుచేశారు. సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించారని అన్నారు. అతిత్వరలో రూ.5లక్షలతో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల బెడద నుండి కాపాడడానికి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏజెన్సీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వైద్యుల ఆదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

వేములపల్లిలో పోలీస్ కళాజాత



నవతెలంగాణ-వేలేరు

జాగృతి పోలీస్ కళాబృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ ఆదేశాల మేరకు వేలేరు ఎస్సై ఏ సురేష్ ఆధ్వర్యంలో వేలేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేములపల్లి గ్రామంలో సాయంత్రం 6:30 నుంచి 8గంటల వరకు కొత్తచట్టాలను తెలియపరుస్తూ పోలీస్ కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామాల్లోని యువకులు గంజాయి డ్రగ్స్, గుట్కా, మత్తు పదార్థాల బారిన పడవద్దని, గంజాయి అమ్మినా, సేవించినా సెల్ నెంబర్‌లకు 8712685128, 8712584473 సమాచారం అందించాలన్నారు. చెప్పు, చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, డయల్ 100, సీసీటీవీ కెమెరాలు, ముసలి తల్లితండ్రులను మంచిగా చూసుకోవాలని, అలాగే మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో తదితర సామాజిక అంశాలపై పాటల ద్వారా వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్స్ నాటిక ద్వారా ప్రదర్శన చేస్తూ 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో కళాజాత బృంద సభ్యులు ఏఎస్ఐ నాగమణి, సభ్యులు హెడ్ కానిస్టేబుల్ విలియమ్, వెంకటేశ్వర్లు, హోంగార్డ్స్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజు, చిరంజీవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి ప్రశంసా పత్రం



నవతెలంగాణ-శాయంపేట

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ లో దివ్యాంగులకు అత్యధిక పని దినాలు కల్పించినందుకు మండలంలోని మైలారం పంచా యతీ కార్యదర్శి గండె రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ అరికిల్ల సుమన్‌లు ప్రశంస పత్రం అందుకున్నారు. హనుమకొండ అంబేద్కర్‌భవన్‌లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన వేడుకల్లో డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ చేతుల మీదుగా వారు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఉపాధి హామీలో అత్యధిక పని దినాలకు వెళ్లిన జోగంపల్లి మాజీసర్పంచ్ కొటం లక్ష్మీనారాయణ కూడా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. వీరిని ఏపీఓ కీర్తి అనిత, ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంపీఓ రంజిత్‌కుమార్ అభినందనలు తెలిపారు.

ఉచితం మగ్గం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

ఉచిత మగ్గం వర్క్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎఫ్ఎఫ్ఎం సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ సిస్టర్ సహాయ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎఫ్ఎంఎం సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మగ్గం వర్క్స్ శిక్షణ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళల ఉద్దేశించి ఆమె మాట్లాడారు సమాజంలో మహిళలు ఉన్నత స్థానానికి ఎదగాలని మహిళా సాధికారత ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే మహిళలు పురుషులతో సమానంగా ఎదుగు తారని తెలిపారు. మగ్గం వర్క్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు.

కార్యక్రమంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, మేనేజర్ అజయ్ కుమార్, మా సోషల్ సర్వీస్ సొసైటీ కార్యదర్శి నాగ బండి శివప్రసాద్, శిక్షకురాలు మమత, మాధవి పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రజాపాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా ఈ నెల 7, 8వ తేదీలో మండల పరిధిలోని గ్రామాల్లో సీఎం కప్ క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో నుండి మండల స్థాయి క్రీడ పోటీలు సజావుగా నిర్వహించేందుకు ప్రతిఒక్కరు తన సహాయ సహకారాలు అందించి క్రీడలను విజయ వంతం చేయాలన్నారు. 10,11,12 తేదీల్లో మండలస్థాయిలో జరిగే క్రీడ పోటీలను సక్రమంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ కిరణ్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్, ఎంపీ ఓ అఫ్జల్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిడి పిఈటిలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



నవతెలంగాణ-దామెర

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో రాజేష్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంపిఓ రంగాచారి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ లోపం అనేది శరీరానికే కానీ చదువుకు మానసిక ఎదుగుదలకు కాదని తల్లిదండ్రులు ఈ విషయాలు గ్రహించి విద్యార్థులకు ఏదైనా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలలో పెన్షన్‌కు సంబంధించి సదరం సర్టిఫికెట్‌కు సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం విద్యార్థులందరికీ ఆటల పోటీలు నిర్వహించి మ్యూజికల్ చైర్, రన్నింగ్ రేస్ లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది.

మధ్యాహ్న భోజనం పరిశీలించిన తహసిల్దార్ నాగరాజు



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లిప్రాథమికపాఠశాలను నడికుడ తహసిల్దార్, మధ్యాహ్నభోజన స్పెషల్ ఆఫీసర్ నాగరాజు చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. పాఠశాల వంటగదిని పరిశీలించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ నాగరాజు మధ్యాహ్నం భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహకులు, హెచ్ఎంకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పాఠశాల ప్రాంగణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి వారి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, కంచ రాజకుమార్, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, ఐఆర్‌పి రమేష్ మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు సరోజన, రమ అంగన్వాడి ఆయాలు అరుణ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చే కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

దేశంలో ఉన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం వనేషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలనవైపు తీసుకెళ్తుందని, దేశ ప్రజల సమైక్యతకు కావలసింది వన్‌క్యాస్ట్ వన్‌నేషన్ అని, రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి టీ.స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం కాజీపేట సోమిడిలోని జిడబ్ల్యూఎంసీ కమిటీ హాల్లో సీఐటీయూ, కేవీపీఎస్ మండల కమిటీల ఆధ్వర్యంలో రొంటల కోటేశ్వర్ అధ్యక్షతన '75 ఏళ్ల భారత రాజ్యాంగం-ఎదురవుతున్నసవాళ్లు' అనేఅంశంపై సెమినార్, డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి వారోత్సవాలను పురస్కరించుకుని సభ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్కైలాబ్ బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కుల, మత,భాషా ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ప్రాచీన మనువాద సంస్కృతి ,సైద్ధాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసనల్లోని బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు చేస్తుందని దీనిని సామాజిక శక్తులు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులని ప్రశ్నించిన మేధావులైన దబోల్కర్ పన్సారే కల్బుర్గి గౌరీ లంకేష్ వంటి మేధావులను 10 ఏళ్ల కాలంలో సంఘ్ పరివార శక్తులు పొట్టలు పెట్టుకున్నాయని అన్నారు.

రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, సామాజిక న్యాయం, లౌకికత్వం, నాలుగు మూల స్తంభాలను కాపాడుకోవాలని అన్నారు. చరిత్ర పాఠ్యాంశాలలో భగత్ సింగ్, అంబేద్కర్ ,వంటి మహనీయుల చరిత్రలను చెడిపేసే విధంగా ఎన్‌సీఈఆర్‌టీ తొలగిస్తుందన్నారు. ఎస్సీలలో క్రిమిలేయర్ పెట్టాలనే వాదనను తిప్పి కొట్టారు. అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగం ఔన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.

స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ



అంబేద్కర్ అన్నివర్గాలకు చెందిన జాతీయ నాయకుడు, మహా మేధావి అని, అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్లను ఉపయోగించుకొని దళిత, గిరిజన బీసీ వర్గాలవారు విద్య, రాజకీయరంగాల్లో అభివృద్ధి చెందారని, అలాంటి రాజ్యాంగాన్ని మార్చడానికి నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, రాజ్యాంగాన్ని రక్షించుట కొరకు సీఐటీయూ, కేవీపీఎస్ చేస్తున్న పోరాటాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య మాట్లాడుతూ రాజ్యాంగంలో మనకు కల్పించిన హక్కులకోసం, కనీస వేతనాల కోసం, సమాజంలోని సంపద పంపిణీ కోసం, విద్య, ఉపాధి అవకాశాల కోసం, కుల మత రహితమైన వర్గ పోరాటాల ద్వారా హక్కుల్ని సాధించుకోవాలని అందుకు సీఐటీయూ జిల్లా కమిటీ ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి కారు ఉపేందర్, జిల్లా నాయకులు మంద మల్లేశం, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి సాంబయ్య, మంద సంపత్, సహాయ కార్యదర్శి గడ్డం అశోక్, బరుపట్ల మహేష్, అరికెళ్ల వెంకటస్వామి, కొట్టి మల్లయ్య, ఎర్ర నరేష్, అల్లం సుధాకర్‌రెడ్డి, మైదం కుమార్, ఆరూరిరవీందర్, గోధ సుశీల్, జేరిపోతుల సతీష్, బస్కే మౌనిక, గొర్రె రేణుక,అఫ్జల్, మంద అనిల్ పాల్గొన్నారు.

పదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాదిలో చేసి చూపుతున్నాం

- సమిష్టి కృషి ఫలితమే ప్రజా పాలన విజయోత్సవాలు
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజా ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాది విజయవం తంగా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని మందించిన క్రమంలో 9 రోజులపాటు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ములుగురోడ్ కేఎంసీ ప్రాంగణం నుంచి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కేరన్‌ను ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నగర మే యర్ గుండు సుధారాణి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినితానాజీ వాకడే లు మున్సిపల్ కార్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో బల్దియ కార్మికులకు హెల్త్ కిట్‌లను, చలికాల రక్షణ దుస్తువులను పంపిణి చేశారు.

ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో రాష్ట్రంలో, హనుమకొండ జిల్లాలో వచ్చిన అభివృద్ధి మార్పును ప్రజలు గమనించాలని, పదేళ్లుగా చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హనుమకొండ చౌరస్తాలో ఇచ్చిన హామీ మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ అమలు, మాస్టర్ ప్లాన్‌కి నిధులను కేటాయించి ప్రజా ప్రభుత్వం చిత్త శుద్ధిని చాటుకున్నారని పేర్కొన్నారు. ఏడాది కాలంలో ప్రజా ప్రతినిధుల ప్రోత్సహం, అధికారుల సమిష్టి సహకారంతో జరిగిందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవరకొండవిజయలక్ష్మీ సురేందర్,సయ్యద్ విజయశ్రీ రాజాలి, మామిండ్లరాజు,నాయకులు, మున్సిపల్ అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

బాలసముద్రంలో...

ప్రజా పాలన విజయోత్సవాలలో వేడుకల్లో భాగంగా హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బాలసముద్రంలో రూ.23.50లక్షలతో నిర్మించిన ఈఫిల్ టవర్ కాజీపేట జంక్షన్ వద్ద రూ. 28 లక్షలతో జంక్షన్ సుందరికరణ పనులను ముఖ్య అతిథులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్వినితానాజీ వాకాడే పాల్గొన్నారు.ఈకార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.



ఉద్యోగాలు భర్తీచేసి ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం కేంద్రంలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరగగా ముఖ్యఅతిథిగా తిరుపతి పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ కాకపోవడంతో అనేక మండలాల్లో ఇన్చార్జి అధికారులు కొనసాగుతున్నారని, ఒక్కొక్క ప్రభుత్వ ఉద్యోగికి రెండుచోట్ల బాధ్యతలు ఉండటంవల్ల పనులు సక్రమంగా జరగడం లేదని అన్నారు. నూతన జిల్లాల, మండలాలను ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం, ఉద్యోగాల భర్తీని మాత్రం విస్మరించిందని అన్నారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

చాలా ఏండ్ల నుంచి పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీ, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ గురించి ఆలోచించాలని కోరారు. ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనపథకాన్ని వర్తింపచేయాలని, ప్రభుత్వ కాలేజీల్లో కూడా మధ్యాహ్న భోజనం పెట్టాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని, పెంచిన మెస్,కాస్మెటిక్ ఛార్జీలను తక్షణమే అమలు చేయాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, ఉద్యోగాలు ఇచ్చేంత వరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, నాయకులు బి. వరుణ్, ఎండి అయాన్, ఖలీల్, హరీష్, విజయ్, మనోజ్, భరత్, పాల్గొన్నారు.



శాయంపేట డివైఎఫ్ఐ కమిటీ ఎన్నిక ...

డివైఎఫ్ఐ శాయంపేట కమిటీ అధ్యక్షులుగా బి. వరుణ్, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఆయాన్, సహాయ కార్యదర్శులుగా పి.విజయ్, ఎల్ ,భరత్, ఉపాధ్యక్షులుగా ఎండి ఖలీల్, ఎస్.అరుణ్, కమిటీ సభ్యులుగా మనోజ్, హరీష్, సమీర్, కుమార్, నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి తిరుపతి తెలిపారు.

తెలంగాణ అమరవీరులను మరువం : మాజీ చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మలిదశ తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని బీఆర్ఎస్‌జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూఅమరుల త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. అమరుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్ల వేళలా అండగా ఉంటూ తెలంగాణ అమరవీరుల ఆకాంక్షల మేరకే కేసీఆర్ పరిపాలన సాగించారని అన్నారు. స్వరాష్ట్రం నుంచి బంగారు తెలంగాణ సకారం వరకు తెలంగాణ అమరవీరులే స్ఫూర్తి అని కొనియాడారు. అమరవీరుల త్యాగాలను తెలంగాణ సమాజం, బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నడూ మరవరనితెలంగాణ కోసం నిరంతరం కొట్లాడుతామని, తెలంగాణ సమాజ అభివద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కో-ఆర్డినేట ర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, సదాంత్, కోటే శ్వర్‌రావు, నాయకులు రమేష్, రామ్మూర్తి, అఫ్జల్, మహేష్, పాతిమా చారి, జానకీ రాములు, కొండ్ర శంకర్, ప్రభాకర్, మూటిక రాజుయాదవ్, జితేందర్, రాజు, గౌస్ ఖాన్, రాజశేఖర్, జ్యోతి, దేవి, పావని, సునిత, లత, విద్యార్థి నాయకులు కంజర్ల మనోజ్ కుమార్, కలకోట్ల సుమన్, ఆరూరి రంజిత్, బైరపాక ప్రశాంత్, గండ్ర కోట రాకేష్ యాద్, నరేందర్, పిల్లల నాగరాజు, గొల్లపెల్లి వీరస్వామి, మధుకర్, టోని, పబ్బోజు శ్రీకాంతాచారి, పాల్సన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-నయీంనగర్

వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మంగళవారం 56వ డివిజన్ గోపాలపూర్‌లో రూ.1కోటి నిధులతో సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్‌గుండు సుధారాణితో కలిసి శంకుస్థాపన చేసినారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దశల వారిగా అన్ని డివిజన్లలో సైడ్ డ్రెన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని, రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీవాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, సీనియర్ నాయకులు కందుకూరు పూర్ణచందర్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలి

- కాకతీయ యూనివర్శిటీ వీసీ ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థుల లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ నూతన విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారు. పూర్వవిద్యార్థులుగా వారి సూచనలు, సలహాలు, ఆలోచనలు తీసుకోవాలన్నారు. విద్యార్థులుగా కాంపస్‌లో ఉన్న వనరులను వినియోగించుకోవాలన్నారు. గొప్ప పరిశోధనలు కళాశాల నుంచి వచ్చాయి అన్నారు, చదువులతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. జీవ, జీవన నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.ప్రసాద్ రాసిన పుస్తకాలు 'ఏ టెస్ట్ బుక్ ఆఫ్ ఫార్మసీలజీ-1', 'ఏ టెస్ట్ బుక్ ఆఫ్ ఫార్మసీ లజీ-2' ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, డీన్, ఆచార్య జి. సమ్మయ్య, ఆచార్య జే.కృష్ణవేణి, డాక్టర్ బి.నాగరాజు, డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ షాయెదా, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్ తో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందించాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య



నవతెలంగాణ-భీమదేవరపల్లి

సిబ్బంది వైద్యసేవలు సక్రమంగా నిర్వహించాలని డీఎం హెచ్ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. మండలంలోని వంగర ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. ఈనెల 2 నుండి 15 వరకు ఇంటింటసర్వే నిర్వహించాలన్నారు. సేవలో నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రుబేనా, డాక్టర్ ముతార్ రెహమాన్ సిబ్బంది రవీందర్ రెడ్డి, మోహన్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ముల్కనూర్‌లో శ్రీకాంతాచారికి ఘన నివాళి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

తెలంగాణ అమరవీరులు శ్రీకాంతాచారి 15వ వర్ధంతిని మండలంలోని ముల్కనూర్ అమరవీరుల స్థూపం వద్ద జేఏసీ,ఎమ్మార్పీఎస్, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ దేగల సారయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల బిక్షపతి నాయకులు చెప్పియాల ప్రభాకర్, మాట్ల వెంకటస్వామి, ఆదరి శ్రీనివాస్, బొల్లంపల్లి రమేష్, అంబాల చక్రపాణి, డాక్టర్ తిరుపతి, రాగం రమేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-హసన్‌పర్తి

పేద ప్రజల పక్షాన నిలబడేది సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని ఎల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నేదునూరి సునీల్ అన్నారు.హసన్‌పర్తి మండలం 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో మంగళవారం లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర ప్రకాష్, నేదునూరి శ్రీనివాస్, గంగిల్ల మధు సూదన్‌రెడ్డి, మోతెమధుసూదన్‌రెడ్డి, భాషబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై హరీష్ కుటుంబానికి ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



నవతెలంగాణ-రేగొండ

వాజేడు మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రుద్రారపు హరీష్ సోమవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. మృతుడి స్వగ్రామమైన గోరుకొత్తపల్లి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి మంగళవారం మృతదేహాన్ని తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వెంకటేశ్వర్లపల్లిలో ఎస్సై హరీష్ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ హరీష్ మరణం వారి కుటుంబానికి, పోలీస్‌శాఖకు తీరని లోటు అన్నారు. చిన్న వయసులోనే ఎస్సై ఉద్యోగం సాధించి శాంతి భద్రతలను పరిరక్షించడంలో హరీష్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ములుగు, భూపాలపల్లి జిల్లాల ప్రజల మన్ననలను పొందాడని అన్నారు.

విద్యాశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం



నవతెలంగాణ-వాజేడు

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వాజేడు మండలంలోని కాచారం పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని అన్నారు. ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులందరికీ తగిన ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాచారం ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, రాంబాబు, దుర్గానంద్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ లక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకల సందర్భంగా 14 మహి ళా స్వయం సహాయక సంఘాలకు రూ.1.66కోట్లు, 75మంది వీధి వ్యా పారులకు రూ.22.50లక్షల బ్యాంకు రుణాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంపిణీ చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధి మహిళా స్వయం సహాయక సంఘాలకు, వీధి వ్యాపా రులకు చెక్కులను అందజేసి ఆయన మాట్లాడారు. మహిళా స్వయం స హాయక సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమ ద్ధి సాధించడానికి బ్యాంక్ రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం ప్ర భుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు రవీందర్, శ్రీను, రేణుక స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

అవినీతి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో 'అవినీతిని నిర్మూలిద్దాం-దేశాన్ని అభివృద్ధి చేద్దాం' అనే నినాదంతో అవి నీతి నిరోధక శాఖ రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. లంచం ఇవ్వవొద్దని, ఎవరైనా లంచం అడిగిన పక్షంలో అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. 3వ తేది నుండి వారం రోజుల పాటు విస్త తంగా అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కొరకు కరపత్రాలు అంటి స్తున్నట్లు తెలిపారు. ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నంబర్ 1064 తోపాటు రాష్ట్ర ప్రధాన కార్యాలయం 9154388989, 040-23251 555, 9440446106, వరంగల్ రేంజ్ 9154388912, 0870-2577510 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అవినీతి నిరోధక శాఖ సీఐ రాజు, జిల్లా అధికారులు డీఆర్డీఓ నరేష్, అవినాష్, విజయ భాస్కర్, సంజీవరావు, శ్రీని వాస్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పటిష్టంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

పిసి అండ్ పిఎన్డిటి చట్టం పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, పోలీస్, స్వచ్ఛంద సంస్థల తో పిసి అండ్ పిఎన్డిటి, మాతా శిశు మరణాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అజాం నగర్, కాళేశ్వరం, చిట్యాల, మహాముత్తారంలలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నదని, తనిఖీలు మిర్వహించాలని కలెక్టర్ సూచించారు. లింగ నిర్ధార ణ పరీక్షలు చేసే కేంద్రాలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అమ్మ కోసం కార్యక్రమం చేపట్టామని, జీరో నుండి సంవత్సరం వరకు ఆరోగ్య సంరక్షణపై తల్లి, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. భూపాలపల్లిలో 3, కాటా రంలో 3, వెలిశాలలో 1 మాతా మరణం పట్ల సమీక్ష చేశారు. సిటీ స్కా నింగ్ కేంద్రాలపై తనిఖీలు చేపట్టాలన్నారు. డీఎంహెచ్ఓ మధుసూదన్, ఎస్పీ కిషన్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాదేవి, శ్రీదేవి, మారి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సదానందం, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2004-05 సంవత్సరం పూర్వ విద్యార్థులు రూ.10వేలతో స్కౌట్ బ్యాండ్, సైన్స్ ల్యాబ్ ర్యాక్స్ లను మంగళవారం పాఠశాలకు బహూకరిం చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న బడి ఋణం తీర్చుకోవాలనే సంకల్పంతో తమవంతుగా చేయూతని అందిం చామన్నారు. చదువుకున్న పాఠశాలకు గుర్తుంచుకుని స్కౌట్ బ్యాండ్, ర్యాకులు వితరణ చేయడం అభినందనీయమని హెచ్‌ఎం దేసు సతీష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామి, పూర్వ విద్యార్థులు ముత్యాల రమేష్, గుంటి నరేష్, జీడి రాజ్ కుమార్, ఎర్రగొల్ల రాజు, గండు మహేందర్, రాచకొండ ప్రకాశ్, మోరె కుమార్, దేవేందర్, దబ్బెట రమేష్, పసుల సతీష్, మొగిలి, పున్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం కాళేశ్వరం గోదావరి నదిలో మహిళ మృతదేహం లభ్యమైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై చక్రపాణి తెలిపిన వివరాల ప్రకారం... టేకుమట్ల మండలం సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన మహిళ బొడ్డు సమ్మక్క(50) కొడుకు ఏడాది కిందట మృతిచెందాడు. నాటి నుండి సమ్మక్క ఆరోగ్యం బాగాలేక మానసికంగా ఇబ్బందిపడేది. 27.11.2024న ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లి పోయింది. మంగళవారం సాయంత్రం గోదావరి నదిలో చనిపోయి కని పించింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు మృతురాలి కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు వచ్చి ఆమెను గుర్తించి బోరున విలపించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్న ట్టు కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి తెలిపారు.

దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తా...

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అర్హులైన దివ్యాం గుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు అన్నారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయం లో మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినో త్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ది వ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాం క్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం దివ్యాంగులకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈరోజు దివ్యాంగుల సమస్యలపై వచ్చిన ఆరోపణలపై విచారణ ని ర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రూ.2 వేలు లంచం అడిగారని దివ్యాంగులు చేసిన ఆరోప ణలపై లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని తెలిపారు. ఏదైనా భూ, వ్యక్తిగత విషయాలలో సమస్యలు ఉంటే రాత పూర్వకంగా జిల్లా కలెక్టర్‌కు ఇవ్వాలని తెలిపారు. నియోజక వర్గంలో ఏ గ్రామంలో అయినా నిరుపేదలందరి జాబితా తనకు ఇవ్వా లని సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.23వేల కో ట్లు రుణమాఫీ చేశామని, 53వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, 500కే గ్యాస్ ఇస్తున్నామని తెలిపారు. అనాథ దివ్యాంగుల భాద్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇండ్లులేని అర్హు లైన దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇండ్లు లేని ప్రతి నిరు పేదకు ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని తెలిపారు. ఐడీఓసీ కార్యాలయానికి వచ్చే ది వ్యాంగుల కోసం ప్రత్యేకంగా బ్యాటరి వాహనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దివ్యాంగుల హ క్కులు, స్వావలంభన సాధికారత, సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పి స్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసు కుని దివ్యాంగులు ముందుకు సాగాలని సూచించారు. ది వ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి చ ర్యలు తీసుకుం టామని తెలిపారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలు పొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందచేసి సత్క రించారు. అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధి కారి చిన్నయ్య, హెచ్ఎంఆర్‌డిఎస్ నిర్వాహకురాలు కంకల రజిత, కౌన్సిలర్లు రవీందర్, శ్రీను, రేణుక, అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు అన్నారు. మంగళవారం ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం మెయిన్ రోడ్డు వరకు 2-కే రన్ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ము ఖ్య అతిథులుగా హాజరు కాగా ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తైన సందర్భంగా జిల్లాలో ప్రజాపాలన... ప్రజా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలి పారు. ఇలాంటి కార్యక్రమాలు జిల్లాలో మరింతగా నిర్వ హించి, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాల్సిన అవస రం ఉందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచి కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాల యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ రా హుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే ఆరోగ్య పరీక్షలు చేపించు కున్నారు. మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న 65 మంది పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ప్రజలకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నా రు. ఇలాంటి కార్యక్రమాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, పట్టణ ప్రజలు, యువత పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి క్రీడలకు స్విమ్మింగ్ పూల్
సిద్ధం చేయాలి

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రస్థాయి క్రీడల పోటీలకు స్విమ్మింగ్ పూల్ సిద్ధం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగ ళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 7, 8న జరిగే రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ముస్తాబు అవుతున్న స్విమ్మింగ్ పూల్‌ను సింగరేణి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలిం చారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. ఈ క్రీడల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500మంది క్రీడాకారులు పాల్గొంటారని వా రికి అన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. రానున్న రోజుల్లో భూపాలపల్లిలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు బుర్ర కొమురయ్య, కౌన్సిలర్లు సిరిప అనిల్, ముంజాల రవిందర్, స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులు పైడిపల్లి రమేష్ జల్లి రమేష్, సింగరేణి క్రీడా సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, స్విమ్మింగ్ కోచ్‌లు పాక శ్రీనివాస్, తిరుపతి, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'రైతులను దోపిడికి గురి చేస్తే సహించేది లేదు'



నవతెలంగాణ -భూపాలపల్లి

రైతులను దోపిడికి గురి చేస్తే సహించేది లేదని భూపా లపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయరావు మిల్లర్లును హెచ్చ రించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ డీఎం, డీఆర్డీఏ, స హకార, మార్కెటింగ్, మిల్లర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తాలు, తరుగు పేరుతో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్ప వని, మిల్లులను సీజ్ చేస్తామని తెలిపారు. నష్టపోతున్నా మని చెప్పినప్పుడు వ్యాపారాలు ఎందుకు చేస్తున్నారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ట్రక్ షీట్ ఇచ్చిన తర్వాత డిసిఓ, డీ ఆర్డీఓ, డీఎం, మిల్లర్లదే బాధ్యతని అన్నారు. రైస్ మిల్లర్లు పెత్తనం చేస్తామంటే కుదరదని అన్నారు. మిల్లర్లు వద్ద అధి కారులు మూడు గంటలు ఉండాల్సిన అవసరం ఏంటని డీ సీఓను ప్రశ్నించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రై తులను మిల్లర్ల వద్దకు పంపొద్దని డీసీఓ, డీఆర్డీఓదే బాధ్యత అన్నారు. అనంతరం మిల్లర్లపై తీసుకున్న చర్యల గురించి ఆరా తీశారు. కొనుగోలు ప్రక్రియపై మొగుళ్లపల్లి సింగిల్ విండో చైర్మన్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. డీసీఓ చెప్పిన సమాధానంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. 12 రోజుల నుంచి రైతులను మిల్లర్లు ఎందుకు ఇబ్బంది పెడు తున్నారని అసంత ృప్తి వ్యక్తం చేశారు. ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీసీఎస్ఓ శ్రీనాథ్, డీఎం రాములు, సహకార అధికారి వాలి యానాయక్, డీఆర్డిఓ నరేష్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

● తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామచంద్రారెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 6, 7 తేదీలలో ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండల కేంద్రంలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలం గాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా చంద్రారెడ్డి హా జరై మాట్లాడారు. సీపీఐ(ఎం)కు ప్రధానమైన బలమైన ప్రజా సంఘం రైతు సంఘమని అన్నారు. తెలంగా ణ పోరాటం 1946 నుండి 51 వరకు ఐదు సంవత్స రాలు కమ్యూనిస్టుల నాయకత్వంలో పోరాటం జరిగిం దని అన్నారు. నాలుగున్నరవేలమంది తెలంగాణ ప్రజ లు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. తెలంగాణ రై తాంగ సాయుధ పోరాటం ప్రపంచంలోనే సువర్ణ అక్ష రాలతో లిఖించబడిందని తెలిపారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కాలరాస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతోందని అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టా లను ఉపసంహరించుకోవాలని చేసిన పోరాటం ఫలితంగా మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి సామాన్యులపై పెను భారాలు మోపుతోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒకసంవత్సరం అ యిందని, వంద రోజులలో ఇస్తామన్న ఆరు గ్యారెం టీలు ఇంతవరకు సక్రమంగా అమలు చేయడం లేద ని విమర్శించారు. రూ.2లక్షల రుణమాఫీ, మహిళల కు ప్రతినెల రూ.2500, రైతు భరోసా ఎకరాకు ఏటా రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వృద్ధులకు రూ.4వేలు ఇస్తానని ఇప్పటివరకు అ మలు చేయడం లేదన్నారు. అన్ని రకాల వరి పంటకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏటూరునాగా రంలో జరిగే సీపీఐ(ఎం)జిల్లా మహాసభలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.


దివ్యాంగుల అభివృద్ధికి పాటుపడాలి : ఎంఈఓ



నవతెలంగాణ-టేకుమట్ల

దివ్యాంగులు వారి హక్కులు కాపాడుకుంటూ అభివృద్ధి చెందేలా పాటుప డాలని మండల విద్యాధికారి సుధాకర్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్స వం పురస్కరించుకొని దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యా యులతో మండలస్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎంఈఓ పాల్గొని ప్రసంగించారు. ఆత్మనూన్యతకు లోను కాకుండా ధైర్యంగా గొప్పవాళ్ళను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. అనంతరం నిర్వాహకులు నరేష్, రాజు ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యా ర్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అంద జేశారు. ఉపాధ్యాయులు నెరుపటి ఆనంద్, కవిత, పంకజ, అనిత, ప్రకాష్, వింధ్యారాణి, తిరుపతి, రామ్మూర్తి, కష్టారావు, రంగారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఆటల పోటీలలో విజయం సాధిం చిన దివ్యాంగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శాంతిలత, స్పెషల్ ఎడ్యుకేటర్ ప్రగతి, పీఆర్పీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్సీ మండల అధ్యక్షుడుగా మహేందర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

నేషనల్ హ్యూమన్ రైట్స్ కమ్యూనిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) మండల అధ్యక్షుడుగా మండలంలోని కొయ్యూర్ గ్రామానికి చెందిన వేల్పుల మహేందర్‌ను నియమించి, నియామక పత్రాన్ని మంగళవారం అందజేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు దుండ్ర కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయవాది మంత్రి రాకెష్‌కు మహేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భయం గుప్పిట్లో...

'వసతి గృహం' విద్యార్థినిలు

అర్ధరాత్రి వాచ్మెన్ వింత ప్రవర్తన ! .. చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

దేవర పూనకం వస్తోందని వాచ్మెన్ విద్యార్థులను భయాందోళనకు గురి చేసి న సంఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహంలో ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. వసతి గృహంలో పనిచేస్తున్న నైట్ వాచ్మెన్ ప్రతిరోజు అర్ధరాత్రి వింతగా ప్రవర్తిం చడంతో 7వతరగతి చదివే మారుపాక వైష్ణవిక భయాందోళనకు గురై ప్రాణాపా యస్థితికి చేరుకొంది. సదరు నైట్ వాచ్మెన్ అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో విద్యార్థుల తలుపు తట్టి పూనకంలో వింత వింతగా విద్యార్థులు భయపడేలా బందారు, మేకపోతులను తీసుకురండి అంటూ మాట్లాడుతుండడంతో విద్యా ర్థులు భయం భయంగా రోజులు గడుపుతున్నారని సమాచారం. వాచ్మెన్ చేష్టలకు విద్యార్థులు ఎవరికి చెప్పుకోలేక రాత్రి సమయంలో హాస్టల్ అంటేనే జంకుతు న్నారు. వసతి గృహ వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఎవరితో చెప్పుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. మహాముత్తారం మండలం పాత రేగులగూడెం గ్రామానికి చెందిన మారుపాక వైష్ణవిక సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహంలో ఉంటూ 7వ తరగతి చదువుతోంది. ఆదివారం రాత్రి వాచ్మెన్ ఇలాగే ప్రవర్తించడంతో భయాందోళనకు గురైంది. కుటుంబ సభ్యులకు సమా చారం అందించారు. కుటుంబ సభ్యులు వచ్చి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో భూపాలపల్లి లోని వంద పడకల ఆస్పత్రికి తరలించారు. కాగా విద్యార్థిని పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం. ఈ విషయం తెలు సుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్, రాజ్‌కుమార్ వంద పడకల ఆస్పత్రికి చేరుకొని విద్యార్థినిని పరామర్శించారు. హాస్టల్‌లో జరుగుతున్న విష యం గురించి తెలుసుకున్నారు. అందుబాటులోని వార్డెన్ పై చర్యలు తీసుకో వాలని విద్యాశాఖ అధికారులను కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారులు సంక్షేమ హాస్టల్స్‌పై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు.



ములుగు జిల్లాను
అవినీతి రహిత జిల్లాగా మార్చుదాం

● జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో అవినీతి నిరోధక వారోత్సవాల కరపత్రం, పోస్టర్, టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏసీబీ సీఐతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవినీతిని తరిమేసి దేశాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసు కెళ్తామని అన్నా రు. జిల్లాలో డిసెం బర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు ని ర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎవరైనా లంచం అడిగితే ఇవ్వవద్దని, లంచం ఇవ్వా లని అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు గానీ, వరంగల్ రేంజ్ ఏసీబీ ఫోన్ నెంబర్ 9154388912కు తెలియజేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జి, వరంగల్ రేంజ్ ఏసీబీ సీఐ రాజు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పించడం అందరి బాధ్యత

● జిల్లా సంక్షేమ అధికారిణి కె శిరీష

నవతెలంగాణ - ములుగు

మాదక ద్రవ్యాల నిషేధం, నిర్మూలణపై అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా సంక్షేమ అధికారిణి కె శిరీష అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ అధ్యక్షతన మంగళవారం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో కె శిరీష మాట్లాడారు. మాదక ద్రవ్యాల ప్రభావం పట్ల అవగాహన కల్పించడం, యువతను మంచి మార్గంలో నడిపించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. బాలల సంక్షేమ సమితి సభ్యులు దామోదర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువ తను మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల నుంచి రక్షించేందుకు పాటుపడాలని అన్నారు. జిల్లా ఆస్పత్రి సైకాలజిస్ట్ నమత మాట్లాడుతూ మాదక ద్రవ్యాల కా రణంగా ఏర్పడే మానసిక, శారీరక సమస్యలు, మాదక ద్రవ్యాలకు బలవుతు న్న పిల్లలు, యువత ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు, హెల్పింగ్ హ్యాండ్ సంస్థ తెరపిస్ట్ రజిత, కౌన్సిలర్ మనోజ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నరేష్, సోషల్ వర్కర్ జ్యోతి, సూపర్ వైజర్ విక్రమ్, కౌన్సిలర్ రజిని, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
బుధవారం | డిసెంబర్ 04, 2024 | www.navatelangana.com

పీవీ విగ్రహం స్థాపనకు స్థల సేకరణ

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా కేంద్రంలో పీవీ నరసింహారావు విగ్రహ స్థాపన కోసం స్థల సేకరణ జరిగిందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెల్లుట్ల రవీందర్ రావు తెలిపారు. మంగళవారం మండలంలోని నెల్లుట్ల సమీపంలో శ్రీనివాస నగర్ కాలనీలో ఆ స్థలంలో పీవీ విగ్రహాన్ని నెలకొల్పడానికి పీవీ విగ్రహ దాతగా మీరు ఉండాలని పీవీ తనయుడు పీవీ ప్రభాకర రావు ని కోరగానే ఆయన తక్షణమే స్పందించి పీవీకాంస్య విగ్రహాన్ని ఇవ్వడమే కాకుండా ఆ రోజు జరిగే కార్యక్రమాన్ని అంతటను దగ్గరుండి జరిపిస్తామని రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు బహుజనులను సకలు ఆహ్వానించాలని కోరారు. త్వరలో అంటే కాంస్య విగ్రహం త యారీకి కనీసం రెండునెలలు పడుతుందని ఈ లోపు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించాలని కూడా ఆయన సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-కొడకండ్ల



రోడ్డు ప్రమాదానికి గురై మండలు ప్రశాంత్ (23) మృతిచెందగా మచ్చ శశికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో సాయంకాలం 5 గంటలకు పెట్రోల్‌బంక్ సమీపంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రామవరం గ్రామానికి చెందిన మచ్చ శశి, మచ్చ ప్రశాంత్‌లు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఒకరు తొమ్మిదవ తరగతి మరొకరు ఆరవ తరగతి చదువుతున్నారు. పాఠశాల వదిలిన అనంతరం బస్సు కోసం బస్టాండ్ రాగా అదే గ్రామానికి చెందిన మచ్చ ప్రశాంత్ బైక్‌పై నుండి రామవరం వెళ్తుండగా శశి, చిన్న ఇద్దరు బైక్ ఆపి బైక్‌పై నుండి ఎక్కి వెళ్తుండగా పెట్రోల్ బంక్ వద్ద బైక్ డీజిల్ కు డీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. 108 ద్వారా జనగామ ఏరియా హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మచ్చ ప్రశాంత్ మృతి చెందగా మచ్చ శశికి కాలు విరిగడంతో పాటు పళ్ళ విరిగాయి. చిన్న బైక్‌పై నుండి దూకడంతో బతికి బయటపడ్డాడు. ఈ సంఘటనతో రామవరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

మృతురాలి కుటుంబానికి సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన జీడి సమ్మక్క ఐదేళ్లలో మృతి చెందడం మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఎదవెల్లి సోమ మల్లయ్య బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమ మల్లయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దల యాకోమయ్య, ఎదవెల్లి సుభాష్, ఎదవెల్లి వెంకటేశ్వర్లు, ఎదవెల్లి సునీల్ మహేష్, మామిడ్ల యాకయ్య, అంగడి సోమనరయ్య, సరేంద్ర సంపత్ యాదవ్, పసులాది ప్రశాంత్, గాదేపాక రామచందర్, గాదేపాక రమేష్, నర్సింహులు మతురాలి కుటుంబ సభ్యులు ఆధివర్యం, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమ అమరులను విస్మరించిన పాలకులు

- ఘనంగా శ్రీకాంతాచారి 15వ వర్ధంతి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ సాధన మలిదశ ఉద్యమ అమరులను గత ప్రభుత్వంతో పాటు నేటి ప్రభుత్వం విస్మరించిందని విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఆకోజు యాకస్వామి అన్నారు. మలిదశ ఉద్యమ నాయకుడు శ్రీకాంత్ చారి 15వ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో గల నల్ల నర్సింహులు సెంటర్ లో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాకస్వామి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం శ్రీకాంతాచారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మబలిదానం చేసుకున్నాడని తెలిపారు. శ్రీకాంత్‌చారి మరణం దేశాన్ని కదిలించిందని అన్నారు. తెలంగాణ సాధన కోసం మలిదశ ఉద్యమంలో నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష కోసం శ్రీకాంత్ ఆచారి ఆత్మబలిదానం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. తెలంగాణ సాధన కోసం అధిక ఉద్యమంలో ఆత్మ బలిదానాలు చేసుకున్న అమరుల వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, మండలకార్యదర్శి కొమురెల్లి కరుణాకర్, సామాజిక ఉద్యమ నాయకులు జక్కుల పురుషోత్తం, జీడి సోమయ్య, ఎదవెల్లి సోమ మల్లయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజేంద్ర చారి, ఉపాధ్యక్షులు గూండారి సంపత్, మండల ఉపాధ్యక్షులు మారోజు ఉపేంద్ర చారి, పెండోటం రవీంద్ర చారి, గాంధారి వీరాచారి, కసోజు రాజు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, తాళ్లపెల్లి రామకృష్ణ, ఉమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవైఎంఎస్ మండల అధ్యక్షునిగా శ్రీనివాస్

నవతెలంగాణ-పాలకుర్తి



అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షునిగా పాలకుర్తి గ్రామానికి చెందిన సరేంద్ర శ్రీనివాస్ యాదవ్ ను నియమించినట్లు ఆ మహాసభ జిల్లా అధ్యక్షుడు బసుక సిద్ది రాజ్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షునిగా ముత్తారం గ్రామానికి చెందిన చిలువేరు వీరన్న, ఈరవెన్ను గ్రామానికి చెందిన తోడుసు మల్లేష్, లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన చిలువేరు మహేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సిరిసన్నగూడెం గ్రామానికి చెందిన సంఘీ వెంకన్న లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా శ్రీనివాస్, వెంకన్నలు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అఖిల భారత యాదవ మహాసభ గ్రామ కమిటీలను పూర్తి చేస్తామని తెలిపారు. మా నియామకానికి సహకరించిన అఖిల భారత యాదవ మహాసభ జిల్లాఅధ్యక్షులు, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

ఏఎంసీ డైరెక్టర్ గాదె రమేష్‌కు ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రఘునాథ పల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామవాసి, కాంగ్రెస్ నాయకుడు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదె రమేష్ గుండెపోటుతో మరణించారు. మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పార్టీ శ్రేణులతో కలిసి రమేష్ పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, జిల్లా నాయకులు మేకల నరేందర్, లింగాజీ, మండల అధ్యక్షులు కొళ్ల రవి గౌడ్, లోకే శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి శైలానుకు యూటీఎఫ్ సంబంధం లేదు

టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్

నవతెలంగాణ-లింగాలఘనపురం



నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లా నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి శైలానుకు టీఎస్‌యూటీఎఫ్ సంఘం ఎలాంటి సంబంధం లేదని యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలో విలేకరులతో మాట్లాడారు. కొన్ని ఉపాధ్యాయ సంఘాలు యుటిఎఫ్ మద్దతు తెలిపినట్టు ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. యుటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అని అన్నారు.

సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల పురస్కరించుకొని ఈనెల 7 నుండి 12వ తేదీ వరకు గ్రామ మండల స్థాయిలో నిర్వహించే సీఎం కప్ ఆటల పోటీలను విజయవంతంగా నిర్వహించాలని డీఆర్డీఓ పిడి, మండల ప్రత్యేక అధికారి వసంత అధికారులను సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఎంపీడీవో రాములు అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ 7, 8 తేదీలలో గ్రామస్థాయిలో, 10,11,12లలో మండల స్థాయిలో ఆటల పోటీలను నిర్వహించాలన్నారు. సీఎంకప్ ఆటల పోటీల్లో అధికారులందరూ భాగస్వాములు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, ఎస్సై దూలం పవన్ కుమార్, ఎంపీవో రవీందర్, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు, సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండలశాఖ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-దేవరుప్పుల



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కార్యవర్గ స మావేశం మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల బాధ్యు లు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ రావు గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో మండల నూతన కార్య వర్గాన్ని ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారిగా జి.కృష్ణ వ్యవహరించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా డి.గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఆర్.రాజేంద్రప్రసాద్, జి.నిరంజని కోశాధికారిగా ఆర్.సుర్జిత్ కార్యదర్శులుగా ఇ.రమేష్, సిహెచ్.జ్యోతి, జె.జ్ఞానసుందర్, ఎం.ఆర్.బాబు, వి.ఎల్లయ్య జిల్లా కౌన్సిలర్లుగా ఆర్.సురేష్‌బాబు, ఎం.మాధవి ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖరరావు మాట్లాడుతూ టీఎస్‌యుటీఎఫ్ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని, రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యారంగ పరిరక్షణకై ఉపాధ్యాయుల ప్రశ్నించే గొంతు అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరొకసారి ఎమ్మెల్సీగా గెలిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జీవో 317 వలన స్థానికత నష్టపోయిన ఉపాధ్యాయులందరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దివ్యాంగులుగా జన్మించడం లోపం కాదు అదృష్టం : కలెక్టర్ రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-జనగామ

దివ్యాంగులుగా పుట్టడంలోపం కాదు అదృష్టం అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిద్దిపేట రోడ్డులో గల ఓం సాయి గార్డెన్స్‌లో మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం వైకల్య లక్షణాలు 5 నుంచి 21కి పెంపు చేశారన్నారు. జిల్లాలో ప్రజావాణిలో దివ్యాంగులకు 12:30 నుంచి 1 వరకు అర్జీల కోసం సమయం కేటాయించామన్నారు. అందరూ కలిసిమెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి అనే థీమ్ తో ఈ 2024 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. దివ్యాంగులుగా పుట్టడంలో అనేది లోపంకాదు.. అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వంవైకల్యం అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చిందని, దివ్యాంగులందరూ అన్నిరంగాల్లో ముందుకు వెళ్లాలని, పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎటువంటి పొరపాట్లు లేకుండా దివ్యాంగులైన ఉద్యోగులు ఎంతో ఉత్తమంగా పనిచేశారన్నారు. వారి సామర్థ్యాలను కలెక్టర్ అభినందించారు. అలాగే వచ్చేఎన్నికల్లో కూడావారి సేవలను వినియోగించుకోవాలన్నారు. పారాలింపిక్స్ లో తెలంగాణకు చెందిన దివ్యాంగులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారన్నారు. ప్రతి మూడు నెలలకోసారి కమిటీ జిల్లా స్థాయి మానిటరింగ్ సమావేశాలను నిర్వహిస్తామని, ప్రజావాణిలో మొదటి ప్రాధాన్యతగా 12:30 నుంచి 1 వరకు దివ్యాంగుల కోసం కేటాయిస్తామన్నారు.



అన్ని మండల, తహసీల్దార్, ఆసుపత్రులు, మునిసిపల్ కార్యాలయాల్లో ర్యాంపులను ఏర్పాటు చేస్తామని, దివ్యాంగుల సమస్యలకు అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సకల ప్రభుత్వ జారీని తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి చర్యలకు ఎవరైనాపాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం 5 వైకల్యాల నుంచి 21 వైకల్య లక్షణాలకు పెంచాయన్నారు. దీంతో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించి, దివ్యాంగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ నిజమైన దివ్యాంగులకు న్యాయం జరగాలని, మహిళా శిశు కార్యాలయంలో ఆవకాశం కల్పించాలని, ప్రజా సమస్యలు తెలిసిన వారు కలెక్టర్‌గా రావడం ఎంతో గర్వకారణమని జిల్లా కలెక్టర్ ను కొనియాడారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో కేడీపీవీ బింగాల ఘనస్థలం, కేజీబీవీ చౌడారం, బాల సదనం విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు, పిరమిడ్ విన్యాసాలు అందరిని అలరించాయి. అలాగే ఈ వేడుకల్లో భాగంగా దివ్యాంగులతో కలిసి కేకు ను కట్ చేశారు . ఆదే విధంగా ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ పనిదినాల్లో పనిచేసిన దివ్యాంగులైన కూలీలకు ప్రశంసాపత్రాలతో పాటు ప్రైజ్ మనీ, కండువాతో సత్కరించారు. అలాగే రాష్ట్ర, జిల్లాస్థాయిలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా, ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అంతకుముందు జెడ్పీ కార్యాలయం నుంచి ఓం సాయి గార్డెన్ వరకు చేపట్టిన ర్యాలీని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పచ్చజెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఆర్డీఓ వసంత, అడిషనల్ డీఆర్డీఓ చంద్రశేఖర్, జిల్లాస్థాయి దివ్యాంగుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఎమ్మెల్యే



- సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం ప్రత్యేకచొరవ
- గ్రామస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించాలి
- రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-పాలకుర్తి

విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్‌పూర్ డీఈ రాంబాబు, పాలకుర్తి ఏడీఈ శ్రీనివాస్ తో పాటు విద్యుత్ శాఖ అధికారులతో పాలకుర్తి సబ్ డివిజన్ లోని పాలకుర్తి టౌన్, పాలకుర్తి, కొడకండ్ల ధాన్యం సమస్యలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల వారీగా విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టిందని ప్రజాపాలకులు సిద్ధం చేయాలని ఆదేశించారు. లూజ్ లైన్ సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని సమీక్షలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టిందన్నారు. గ్రామస్థాయిలో విద్యుత్ అధికారులు రైతులతో కలిసి సమస్యల గురించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాలకుర్తి మండలంలో 400 మిడిల్ పోల్స్, కొడకండ్ల మండలంలో 300 మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి, రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు పాలకుర్తి మండలంలో తొర్రూరు, మల్లంపల్లి, ముత్తారం గ్రామాల్లో మూడు సబ్ స్టేషన్లను మంజూరు చేయించామని, వెంటనే నిర్మాణ పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.

132 కెవి సబ్ స్టేషన్ ను సందర్శించిన ఎమ్మెల్యే...

పాలకుర్తిలో గల 132 కెవి సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే మామిడాల సిని రెడ్డి సందర్శించి పరిశీలించారు. సబ్ స్టేషన్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 132 కెవి సబ్ స్టేషన్ నుండి 6 ఫీడర్ల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అందిస్తామని రాంబాబు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వివరించారు. ఫీడర్ వారిగా అవగాహన కల్పించారు. 132 కెవి సబ్ స్టేషన్ వల్ల లో వోల్టేజ్ సమస్య లేదని తెలిపారు. 132 కెవి సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా పట్ల, అధికారులు, సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పాలకుర్తి సబ్ స్టేషన్లో పాలకుర్తి ఆర్యన్ ఏఈ ఆదిరెడ్డి నరేందర్ రావు, రూరల్ ఏఈ బోయిని సత్యయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి ఏఎంసీ వైస్ చైర్మన్ అనుమాల మల్లారెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, నాయకులు జలగం కుమార్, గోనె మహేందర్ రెడ్డి, లోకే శ్రీనివాస్, గుగ్గిళ్ళ ఆదినారాయణ, గద్దం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, పెసునూరి రమేష్, బిర్రు సోమేశ్వర్, చిలువేరు బాలరాజ్, ఏఎంసీ డైరెక్టర్లు గోని అశోక్ రెడ్డి, పసులాది యాకయ్య, పాలకుర్తి సొసైటీ మాజీ ప్రెసిడెంట్ అచ్చూరి రంజిత్ రావు, బానోతు కిషన్ నాయక్, మాచర్ల పుల్లయ్య, బెల్లి దేవేందర్, సబ్ ఇంజనీర్లు రాంబాబు, రాకేష్, మన్విత, ఏవో గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో నిరుపేదలకు న్యాయం

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నిరుపేదలందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించిన పేదలు ఆర్థికంగా నష్టపోకూడదని సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సీఎంఆర్ ఎఫ్ అధిక ప్రాధాన్యత ఇస్తూ పేదలకు అండగా నిలిచారని అన్నారు. సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందించడంలో పాలకుర్తి ఆదర్శంగా నిలిచిందని, సీఎంఆర్ పై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కీరగాని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దోషులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా గ్రామీణ పట్టణాభివృద్ధి శాఖలో జరిగిన కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. జనగామ జిల్లా గ్రామీణ పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దాక్రా గ్రూపు సమైక్యలో భూమి కొనుగోలు చేసి అక్రమంగా రెండు కోట్ల 35 లక్షల ద్వారా గ్రూపు మహిళల ధనాన్ని కాజేశారన్నారు. అందుకు సూత్రధారులుగా వ్యవహరించిన అధికారులను పాత్రధారులుగా వ్యవహరించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులను భూమి అమ్మిన రైతుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. గోల్మాల్ చేసిన డబ్బులు అన్నిటిని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జనగామ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో బీడు భూమిని 1 ఎకరం 15 లక్షల రూపాయలకు కూడా విలువ చేయని భూమిని నాలుగు ఎకరాలను రెండు కోట్ల 35 లక్షలకు కొనుగోలు చేశారని తెలిపారు. ఇందులో భూమి అమ్మిన రైతుతో పాటు రైతు బంధువుల పేరు మీద, రియల్ ఎస్టేట్ వ్యాపారి పేరు మీద, వ్యాపారం చూపించిన వ్యక్తుల పేరుతో మొత్తం 21 మంది పేరున, ఈ భూమికి ఎలాంటి సంబంధం లేని వారి పేరున చెక్కులను జారీ చేశారని తెలిపారు. దీనికి బాధ్యులైన గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు దినపు డీఆర్డీఓ భువనగిరి శ్రీనివాస్, డీపీఎం దాసరి సమ్మక్క చేసిన నిర్వాకమన్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ నెల రోజులుగా విచారణ చేపడుతూ కేవలం 30 లక్షల రూపాయల వరకే రికవరీ చేశారు అన్నారు.

అలాగే పత్రికలలో వార్తా కథనాలు వచ్చిన తర్వాత కంటి తుడుపు చర్యగా ఒకరిద్దరు అధికారులను సస్పెన్స్ వేటు వేశారు తప్ప పూర్తిగా లేదని అన్నారు. మహిళలు పైసా పైసా కూడబెట్టి కష్టం చేసుకున్న పైసలు, అలాగే బ్యాంకు లో వడ్ల కొనుగోలు కేంద్రంలో వచ్చిన కమిషన్ డబ్బులను కలెక్టర్ నియంత్రణ లేకుండా డ్రా చేసుకొని గ్రామీణ అభివృద్ధి శాఖ పై అనేక విమర్శ శాఖలపై కలెక్టర్ ఆకాపిచేస్ లేని అర్థంకావడం లేదని తెలిపారు. తక్షణం దీనిపై సమగ్రమైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి సోమయ్య, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, సుంచు విజయేందర్, బోడ నరేందర్, ఎండి.షాబార్, పి.ఉపేందర్, బెల్లంకొండ వెంకటేష్, చందు నాయక్, మునిగల రమేష్, ఎండి.షబానా, చిట్యాల సోమన్న, యాకయ్య, పొదల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు తెలంగాణ మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఖలీల బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ తిరు రంగమ్మ, గౌరవ అధ్యక్షులు వేముల నర్సింగ రావ్ మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి మర్చిపోయిందని విమర్శించారు. అధికారంలోకి వస్తే రూ.10వేలు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇ చ్చారని గుర్తు చేశారు. కానీ ఈ వాగ్దా నాన్ని మర్చిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మడి రమాదేవి, కడకంచి లక్ష్మి, ఉప్పలయ్య, జిల్లా కార్యదర్శులు, మంజుల,నాగమ్మ దీకొండ లావణ్య, కవిత, సువర్ణ, సోమలక్ష్మి, కార్మికులు వరలక్ష్మి, జయమ్మ కార్మికులు పాల్గొన్నారు.



అధికారులపై ఏసీబీ దాడులతో మసకబారుతున్న కలెక్టరేట్ ప్రతిష్ట

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2024 సంవత్సర కాలంలో వరుసగా జరుగు తున్న సంఘటనలను బట్టి జనగామ కలెక్టరేట్ ప్రతిష్ట మసకబారుతుందా అన్న అనుమానం కలుగుతుంది. జిల్లా పరిపాలన అధికారిగా కలెక్టర్, ఆయనకు చేదోడు వాదోడుగా ఉన్న అదనపు కలెక్టర్లు ఎంత బాగా పనిచేసినా కొన్ని శాఖల్లో జరుగుతున్న తతంగం ఫలితాలకు అందరూ బాధ్యులే. పలుశాఖల్లో జరుగుతున్న అవినీతి అక్రమాల ప్రభావం కలెక్టరేట్‌పై పడుతోంది. అనివార్యంగానైనా ఆ ఫలితాలకు కలెక్టర్ కూడా బాధ్యత వహించవలసి వస్తుంది. ఈ సంవత్సరంలో కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు ఇద్దరు ఏసీబీకి పట్టు పడగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలో భారీకుంభకోణమే జరిగింది. విద్యాశాఖలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరంలో ఏకరూప దుస్తుల పంపిణీ కాంట్రాక్టు ఆయినప్పటికీ నామ పూసి మారేడు కాయ చేసి అప్పటి అధికారులు దాదాపు 30 లక్షలకు పైగా నిధులు గోల్‌మాల్ కు పాల్పడ్డారు. ఈ విషయమై జిల్లా స్థాయి అధికారి విచారణ చేసి గోల్‌మాల్ నిజమేనని ఇచ్చిన రిపోర్టు ప్రభుత్వ వద్ద పెండింగ్ లో ఉంది. డీఆర్డీఏ ఆధ్వర్యంలో పనిచేస్తున్న దాకలి బిల్మమ్య జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు భూమి కొనుగోలు పేరిట 2 కోట్ల 35 లక్షల నిధులను హాంఫట్ అనేశారు. జిల్లా పరిపాలన అధికారి అయిన కలెక్టర్ కు కనీస సమాచారం (నోట్ ఫైల్) లేకుండా భూమి కొనుగోలు పేరిట 2 కోట్ల35 లక్షలు పంచుకున్నారు. మహిళా సమాఖ్య డబ్బులకు సంబంధించి చెక్కులు పొందిన 21 మంది పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.



ఏసీబీకి పట్టుబడ్డ అధికారులు

అవినీతి నిరోధక శాఖ అధికారులు ఏకంగా కలెక్టరేట్ పై వల వేసి సక్సెస్ అయ్యారు. గత జులైలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒకరు తన కార్యాలయంలోనే ఏసీబీకి పట్టుబడ్డారు. ఇటీవల ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఒక తాత్కాలిక ఉద్యోగినికి శాశ్వత ఉద్యోగావకాశం కల్పించే విషయంలో సదరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లంచం తీసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాగా ఏర్పడినప్పటి నుండి జనగామ జిల్లా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి పోస్టును కేటాయించలేదని పోడవ ఈ సంవత్సరంలో దాదాపు అరడజన్ మందికి పైగా అధికారులు బదిలీపై వచ్చి వెళ్లారు. అలాగే రోడ్లు భవనాల (ఆర్ అండ్ బి) శాఖ ఈఈ హన్మాన్ కలెక్టరేట్ లోని రెండవ అంతస్తులో ఉన్న తన కార్యాలయంలోనే సెప్టెంబర్ లో ఏసీబీకి చిక్కారు. ఈ అధికారి ఇక్కడ పనిచేస్తూ మెదక్ జిల్లా కు అదనపు ఇన్‌చార్జ్ గా వెళ్ళి అక్కడ ఒక నిర్మాణ సంస్థ నుండి ఓ పనికి బిల్లు మంజూరు చేసేందుకు 15 వేల కోసం కక్కుర్తి పడడం ఆ కార్యాలయంలోనే చిక్కారు. కలెక్టరేట్ లో కూడా అనేకశాఖల్లో సమీకృతమైన అనివార్యంగానైనా వివిధ శాఖలలో కలెక్టరేట్ ఉద్యోగులు ఉన్నట్లు మంచికి, చెడుకు జిల్లా పరిపాలన అధికారిగా కలెక్టర్ బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇవి బయటకు వచ్చిన సంఘటనలు మాత్రమే.

పాత బిల్లులు చెల్లిస్తేనే సర్వేలో పాల్గొంటాం..

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న

సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాకార్యకర్తల నిరసన...

నవతెలంగాణ-మరిపెడ



2021, 2023 సంవత్సరం కాలంలో వివిధ సందర్భాలలో నిర్వహించిన సర్వేలల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లిస్తేనే నేడు (బుధవారం) నిర్వహించే కుష్టువ్యాధి సర్వేలో పాల్గొంటామని మరిపెడ మండల ఆశా కార్యకర్తలు స్పష్టం చేశారు. మంగళవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా నాయకులు దుండి వీరన్న మాట్లాడుతూ డిసెంబర్ 2 నుండి 15వ తేదీ వరకు నిర్వహించే కుష్టువ్యాధి గ్రస్తుల సర్వేను బహిష్కరించాలని, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆశా కార్యకర్తలు ఎవరు కూడా సర్వేలో ఉండమని తేల్చి చెప్పుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఆశా కార్యకర్తల జిల్లా కార్యదర్శి వంగూరి ఉపేంద్ర, మండల అధ్యక్షురాలు ఆసియా, కార్యదర్శి సునీత, సంపూర్ణ ఉమారాణి, శ్రీలత, శైలజ, శ్రీదేవి, లలిత, అరుణ, జ్యోతి, పవని, విజయ, ధనమ్మ, బుజ్జి, మాధవి, వీరలక్ష్మి, పార్వతమ్మ, తదితరులు ఉన్నారు.

బకాయిలు చెల్లించాకే ఆశాలతో లెప్రసీ సర్వేలు చేయించాలి

4న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం:



బకాయి డబ్బులు చెల్లించాకే ఆశలతో లైప్రసీ సర్వేలు చేయించాలని సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న అన్నారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్ల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మండలంలోని గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పతంగి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ఈధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు గత సర్వేల బకాయి డబ్బులు చెల్లించాకే నేటి లెప్రసీ సర్వేలు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లెప్రసీ సర్వే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, బకాయిలు చెల్లించి సర్వేలు చేయించాలని లేనిఎడల 4వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని ఆశలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ ఆశా యూనియన్ నాయకులు రమణ, శకుంతల, రాంబాయి, చంద్రకళ, సుగుణ, సావిత్ర, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

సీఐటీయూ మండల కార్యదర్శి పోతుగంటి మల్లయ్య

నవతెలంగాణ-కురవి



మండల కేంద్రంలోని పీహెచ్‌సీ సెంటర్ ముందు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో బిల్లులను చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈసం దర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పోతుగంటి మల్లయ్య మాట్లాడుతూ. ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, గత ప్రభుత్వానికి 15 రోజులు సమ్మె చేసి వివరించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా అనేకసార్లుగా సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలు ఇచ్చిన పరిష్కరించడంలో విఫలమైందన్నారు. తక్షణమే ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.కాళేశ్వరి, సుజిత, నిర్మల, హేమలత, శైలజ, ఉపేంద్ర, సునీత, రాధిక, రేణుక, విజయ, భద్రకాళి, అరుణ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లుల నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



తెలంగాణ పంచాయతీ సెక్రెటరీల సెంట్రల్ ఫోరం పిలుపు మేరకు గ్రామ పంచాయతీలలో పెండింగ్ బిల్లు లకు నిధులు విడుదల చేయాలని, గ్రామ పంచాయతీల పరిపాలన సౌలభ్యం కోసం నిధులు విడుదల చేయాలని జిల్లా పంచాయతీ అధికారి హరి ప్రసాద్‌కు రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిఎన్జీవో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శీనన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రంజిత్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాంబాబు, తెలంగాణ పంచాయతీ కార్యదర్శిల ఫోరం మహబూబాబాద్ జిల్లా నాయకులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా బానోతు హరినాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా భానోత్ హరినాయక్ ఎన్నికయ్యారు. ఇటీవల కురవిలో జరిగిన యూటీఎఫ్ జిల్లా మహాసభలో మహబూ బాబాద్ మండలంలోని పర్వతగిరి ప్రాథమిక పాఠశాలకు చెందిన బానోతు హరినాయక్ జిల్లా కార్యదర్శిగా, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు జి.సంజీవ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎన్నికైనందున మహబూబాబాద్ మండల శాఖ పక్షాన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేకల కుమార్, కె.రాజశేఖర్, కోటూరు శ్రీనివాస్, ఎ.సోమేశ్వర్, టి.వీరబ్రహ్మం, జి.రాంజీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా వారు ఇరువురు మాట్లాడుతూ ఈమండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రంలో యూటీఎఫ్ ఎదుగుదలలో క్రియాశీలక పాత్ర పోషిస్తామని తెలియజేశారు.

టీఎస్ యూటీఫ్ జిల్లా కార్యదర్శిగా మంజుల

నవతెలంగాణ -కురవి



మండల కేంద్రంలో ఆదివారం జరిగిన జిల్లా మహాసభలలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా కురవి మండలంలో పని చేస్తున్న పి.మంజుల ఎంపిక చేయడం పట్ల టీఎస్ యూటీఎఫ్ కురవి మండల ప్రధాన కార్యదర్శి ఎం.ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఎస్.శైలజ, వీరన్న, కోశాధికారి బాలరాజు కార్యదర్శులు బి.బాబు, ప్రదీప్, అష్మత్, సురేష్, రమ్య, మాధవి పాషా, మల్లయ్యలు హర్షం వ్యక్తం చేశారు.

కుష్టు వ్యాధి నిర్ధారణకు సర్వే

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

కుష్టు వ్యాధి నిర్ధారణకు మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి సర్వే నిర్వహిస్తామని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని అమ్మాపురం, గుర్తూరు గ్రామాల్లో కుష్టు వ్యాధి నిర్ధారణ కొరకు జరుగుతున్న ఇంటింటి సర్వేను డాక్టర్ మానస, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2 నుండి 15 వరకు ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి పరీక్షలు చేయడం జరుగుతుందని ప్రాథమిక దశలో గుర్తించినట్లు అయితే అంగ వైకల్యం రాకుండా కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టు రహిత జిల్లాగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం:.

కుష్టు రహిత జిల్లాగా ఉండేటట్లు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆషాడై కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో లెప్రసీ కేస్ డిటెక్షన్ లో భాగంగా, కుష్టు రహిత జిల్లాగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, పక్షోత్సవాల భాగంగా ప్రతి ఆశ కార్యకర్త రోజు 30 ఇండ్లను సందర్శించాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు రెండు వారాల్లో నమోదు చేయాలని మెటర్నల్ చైల్డ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సాగర్, కేవీరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ జ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

8న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇస్లావత్ సుధాకర్‌నాయక్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ- కురవి



డిసెంబర్ 8న మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇస్లావత్ సుధాకర్‌నాయక్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ఉంటుందని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్, మహబుబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ లు హాజరవుతారన్నారు. కురవి, డోర్నకల్, సీరోలు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

సర్వే పూర్తి కాగానే.. అర్హులైన పేదలందరికీ ఇండ్ల కేటాయింపు..

మరిపెడ, డోర్నకల్ మున్సిపాలిటీల అభివృద్ధి పనులకు రూ.70 కోట్లతో శంకుస్థాపన

పారిశుధ్య కార్మికులకు సత్కారం..

ప్రభుత్వ ప్రథమ వార్షికోత్సవ సభలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

నవతెలంగాణ - మరిపెడ

సమగ్ర సర్వే పూర్తికాగానే ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఇది ప్రజల ప్రభుత్వమని ఈప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీ అందరిపై ఉందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రభుత్వ ప్రథమ వార్షికోత్సవ సభ మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసభకు ముఖ్యఅతిథిగా రామచంద్రనాయక్ హాజరయ్యారు. ముందుగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు రక్తపరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించి వారి సేవలను రామచంద్రునాయక్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు 20వ తేదీ వరకు జీతాలు చెల్లించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు చెల్లిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఆయన కుటుంబం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని ఆరోపించారు. ధనిక రాష్ట్రం అంటూనే రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పుల్లోకి నెట్టారని ఆయన



ఆరోపించారు. జనవరి తర్వాత ఆసరా పెన్షన్లు పెంచుతామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. సంక్రాంతికి వ్యవసాయం ఉండి సాగు చేసుకున్న రైతులకు రైతు భరోసా చెల్లిస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ త్యాగాల పునాదులపై నిలబడిందని గాంధీ నుండి నేటి రాహుల్ గాంధీ వరకు దేశప్రజల కోసం త్యాగాలు చేసిన చరిత్ర ఉందన్నారు.

మరిపెడ, డోర్నకల్ మున్సిపాలిటీలకు రూ.70 కోట్లు..

డోర్నకల్ నియోజకవర్గంలో ఉన్న మరిపెడ, డోర్నకల్ మున్సిపాలిటీలకు రూ.70 కోట్లతో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈరెండు పట్టణాలలో శాశ్వతమైన తాగునీటి సమస్యకు పరిష్కరించే దశగా సుమారు రూ.25 కోట్లతో భారీ స్థాయిలో నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. అంతేగాక డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రూ.20 కోట్లు మంజూరు చేయించినట్లు రామచంద్రునాయక్ తెలిపారు. ఈ పనులను త్వరలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతేగాక డోర్నకల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేట్ స్కూల్ మంజూరు అయినట్లు తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యని అమలు చేయాలని ఉద్దేశంతో నియోజకవర్గానికి ఈ స్కూలు తీసుకురావడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గంధసరి భిక్షపతి, ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎస్‌కే.తాజోద్దీన్, మాజీ సర్పంచ్ పాంగోత్ రామ్‌లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎస్‌కే.అఫ్జల్, అప్సర్‌పాషా, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, భాష్పంగు రవికిరణ్, పరశు రాములు, నరేష్‌రెడ్డి, మున్సిపల్ వార్డు ఆఫీసర్ల అధ్యక్షులు గుర్రాల రాములు, కార్యదర్శి మంగీలాల్, అన్సారి, ఏకలవ్య, మాధవి, జోత్స్న, వెంకటనారాయణ, ప్రభాకర్, శ్రీనివాస్, యాకూబ్, తదితరులు ఉన్నారు.

వార్షికోత్సవానికి వార్డు కౌన్సిలర్లు గైర్హాజర్..!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ఏర్పడి ప్రథమ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మరిపెడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో కమిషనర్ ఏర్పాటుచేసిన సభకు చైర్మన్, కొంతమంది వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు డుమ్మా కొట్టారు. ప్రభుత్వం అధికారకంగా నిర్వహిస్తున్న ఈకార్యక్రమానికి వారు రాకపోవడం పట్ల చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ కమిషనర్ ముందస్తుగానే అధికారికంగా సభ్యులందరికీ ఆహ్వాన పత్రాలు పంపించినా సభ్యులు రాకపోవడంతో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అనుకూలంగా ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ధాన్యం కొనుగోలు కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-నెల్లికుదురు

రానున్న రోజుల్లో వర్షాలు పడే సూచన ఉన్నందున కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అందుకు రైతులకు అనుకూలంగా అన్ని రకాల ఏర్పాట్లను చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం, మునిగలవీడు, నెల్లికుదురు, గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించ బడుచున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అంగన్ వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు



కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితుల దష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు కావాల్సినన్ని టార్పాలిన్లు తగిన ఏర్పాట్లను చేయా లన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, రైతు వివరాలను ఓపీఎంఎస్‌లో వెంటనే ఎంట్రీ చేయాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత తరలించడం జరిగింది, ఇంకా ఎంత హార్వెస్టింగ్ అయ్యింది, అనే వివరాలు అడుగుతూ రిజిస్టర్లను తనిఖీ చేశారు. రానున్న రోజుల్లో వర్షాలు పడే సూచనలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అందుకు అను గుణంగా ఏర్పాట్లను చేయాలన్నారు. ఎర్రబెల్లి గూడెంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న డైట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పౌష్టిక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందిం చాలని, తమ పరిధిలో సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్‌వాడీ కేంద్రంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆసెంటర్ నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ రాజు, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో పద్మ, పీఏసీ ఎస్ ఎర్రబెల్లి గూడెం చైర్మన్ పోనుగోటి దేవేందర్ రావు, వ్యవసాయ శాఖ అధికారిని యాస్మిని బేగం, సీఈవో సుభాష్ ఏఈఓ చందన తదితరులు ఉన్నారు.

మానుకోటలో.. విద్యా కమిషన్ బృందం పర్యటన..

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు మంగళవారం మహబూబాబాద్‌లో పర్యటించారు. మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్య కమీషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావును జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈసందర్భంగా కమిషన్ సభ్యులు పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ హైస్కూల్‌లో పిల్లలతో కలిసి మధ్యాహ్నం



భోజనం చేసి వసతి గృహంలో అందుతున్న సేవలు, చదువు, వసతుల వివరాలు పిల్లలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం లోని డైనింగ్ హాల్, స్టడీ రూమ్, వంటగది, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు. వారి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి మహబూబాబాద్ కృష్ణ వేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదా నాయక్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఆర్‌సీవోలు, సంబంధిత ప్రిన్సిపల్, వార్డెన్లు తదితరులు ఉన్నారు.

విద్యా ప్రమాణాలకు తెలంగాణ ఆదర్శంగా నిలవాలి..

మౌళిక సదుపాయాల కల్పన కు కృషి

రాష్ట్ర విద్యా కమీషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు

నవతెలంగాణ-పెద్దవంగర:

విద్యా ప్రమాణాలకు దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి, పాఠశాలలో ఫుడ్ కమిటీ వేశారా..? సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, సరుకులు, బియ్యం, స్టోర్ రూం, వంటశాల, మూత్రశాలలతో పాటుగా, పరిసరాలను పరిశీలించారు. పలు రిజిష్టర్లను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత, గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతులు, రుచికరమైన, నాణ్యమైన భోజనం, కార్పొరేట్ విద్య అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత హాస్టల్ విద్యార్థులకు మెస్‌చార్జీలను, కాస్మోటిక్ చార్జీలను పెంచారని తెలిపారు. విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే విధంగా సీఎం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 35 ప్రభుత్వ జెడ్పీ పాఠశాలలు, గురుకుల పాఠశాలను సందర్శించామని, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ 10 జీపీఏ సాధించాలన్నారు. పాఠశాల పరిసరాల పట్ల సంతృప్తి చెందారు. ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యను సైతం అందించడానికి పాఠశాల పరిసరాలు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. గత మూడేళ్లుగా పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల



హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రత్యేకాధికారి గంగారపు స్రవంతి, ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సైదా, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జిల్లా కో-ఆర్డినేటర్ విజయకుమారి, పెద్దవంగర ఎంఈవో బుధారపు శ్రీనివాస్, తొర్రూర్ ఎంఈవో మహంకాళి బుచ్చయ్య, తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, పాఠశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులాలు వసతి గృహాలలో ప్రభుత్వ ప్రమాణాలను పాటించాలి

రాష్ట్ర విద్యా కమీషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు

నవతెలంగాణ-గూడూరు

గురుకులాలలో పాఠశాలల్లో, వసతి గృహాలలో ప్రభుత్వ ప్రమాణాలను పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆహారం అందించాలని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని మర్రిమిట్ట గ్రామంలోని జ్యోతిరావు పూలే బాలికల గురుకులం, బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహాలను పరిశీలించారు. ఆయా పాఠశాలలకు సంబంధించిన విద్యార్థుల తరగతి గదులు, రిజిష్టర్లు, రికార్డులు, వంటగది డైనింగ్ హాల్, బాత్‌రూమ్స్, డార్మిటరీ



రూమ్స్, పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యా కమిషన్ సభ్యులు, విశ్వేశ్వరరావును శాలువాతో సత్కరించారు. వారి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్‌రెడ్డి, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, ఎస్టీ సంక్షేమ



శాఖ జిల్లా అధికారి సైదానాయక్ , మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో వీరస్వామి, ఎంఎం చంద్రశేఖర్ ఆజాద్, జీసీడీవో విజయ కుమారి, మండల విద్యాధికారి జి.రవికుమార్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రజనీ దేవి, కేజీబీవీ ప్రత్యేక అధికారి సునీత, జ్యోతిబాపూలే గురుకులం ప్రిన్సిపల్ రాధిక, సీఆర్‌పీలు రవి కుమార్, శోభన్‌రెడ్డిలు పాల్గొన్నారు

తెగిపోయిన గూడ్స్ రైలు.. తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-మహబూబాబాద్

డోర్నకల్ నుండి కాజీపేటకు వెళ్తున్న గూడ్స్ రైలు మంగళవారం మహబూబాబాద్ సమీపంలో రైల్వే గేటు వద్ద రన్నింగ్ లో తెగిపోయింది. గూడ్స్ సేల్ మధ్యలో లింకు తెగిపోవడంతో ముందు భాగం ముందుకు వెళ్లిపోగా వెనక భాగం వెనుకనే ఉండిపోయింది. లోకో పైలర్స్ స్పందించి డ్రైవర్‌ను అప్రమత్తం చేయడంతో రైలును నిలిపివేశారు. స్థానిక రైల్వే ఇంజనీరింగ్ అధికారులు వచ్చి రెండు గూడ్స్ బోగిల లింకు తగిలించి రైలును. పంపించారు దీంతో భారీ ప్రమాదం తప్పింది. 45 నిమిషాల పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

రూ.రెండు లక్షల రుణమాఫీని వెంటనే చేయాలి

రైతు సంఘం మండల కార్యదర్శి నల్లపు సుధాకర్

నవతెలంగాణ -కురవి



రైతు సంఘం మండల కమిటీ సమావేశం మలేడి కోటయ్య అధ్యక్షతన మంగళవారం కురవి మండల కేంద్రంలో జరిగింది ఈసమావేశంలో రైతు సంఘం కురవి మండల కార్యదర్శి నల్లపు సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే రూ.రెండు లక్షల రుణమాఫీని రైతులకు చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల పైన ఉన్న డబ్బులు కట్టినందున అట్టి రైతులకు కూడా వెంటనే రుణమాఫీ చేయాలని కోరారు. అదేవిధంగా పీఏసీఎస్, ఐకెపి సెంటర్లలో వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని, ఏమాత్రం ఆలస్యం చేయకూడదన్నారు. అదేవిధంగా తడిసిన వడ్లు ఉన్నా కూడా కొనుగోలు చేయాలని, రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని, ఐకెపి, సెంటర్లలో కాంటాలలో అవినీతి లేకుండా చూడాలని కోరారు. రైతులకు ఒడ్లు వర్షానికి తడవకుండా టార్పలిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కట్ల కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

వృకాస జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.యాకూబ్



నవతెలంగాణ-తొర్రూరు

వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్ట ప్రకారం రూ.600 కూలీ అమలు చేయాలని, మున్సిపా లిటీలలో కూడా జాతీయ ఉపాధి హామీ పనులను వర్తింపజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.యాకూబ్‌లు అన్నారు. మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం తొర్రూరు మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అలువాల వీరయ్య, ఎండీ.యాకుబ్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్ట ప్రకారం రూ.600 కూలీ అమలుతోపాటు, వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వమిచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ధరావత్ యాకన్న, కిన్నెర నగేష్, పొడగంటి ఎల్లమ్మ, ధరావత్ దేవుల, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

వ్యవసాయ కార్మిక సంఘం కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈధర్నాకు సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలో 33 గ్రామాలలో గత ఆరు నెలలుగా పెండింగ్ వేతనాలు చెల్లించకుండా ఉపాధి అధికారులు కూలీల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని, తక్షణమే కూలీలకు పేమెంట్స్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల వారిగా పెండింగ్ పేమెంట్స్ ఇవ్వని ఎడల గ్రామ గ్రామాన కూలీలని కదిలించి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో ఆఫీసు సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కావాట్టి నరసయ్య గోడిశాల వెంకన్న, బండి దర్గయ్య, సూర్గం ఉప్పలయ్య గంధసిరి వెంకటేష్, బెజ్జం ఉపేందర్, మల్లూరు సారయ్య, బుద్ధారపు నరసమ్మ పడాల సునీత, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
బుధవారం డిసెంబర్ 04, 2024

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో మంగళవారం వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ హెడ్మాస్టర్ రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని అన్నారు. దివ్యాంగుల్లో నైపుణ్యం వెలికి తీయడం తమ బాధ్యత అన్నారు. వారి జీవనశైలిలో మార్పు రావడానికి ప్రతి రోజు పాఠశాలకు పంపించాలని, దానితో వారి శారీరక మానసిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ వైకల్యం శాపం కాదని వారిని ప్రోత్సహించడంతో వారు కూడా ఉన్నతంగా ఎదగడానికి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఐఈ ఆర్పి నరేష్, ప్రధానోపా ధ్యాయులు సరిత, కళ్యాణి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి ఆంజనేయులు ఫిజియోథెరపిస్ట్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు





విద్యుత్ ఉచ్చులు బిగిస్తే కఠిన చర్యలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా లోని అడవుల్లో వన్య ప్రాణుల కోసం, పంట పొలాల రక్షణ నెపంతో పంట చుట్టూ విద్యుత్తు వైర్లు అమర్చితే చట్టప రంగా కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. మంగళవారం విద్యుత్ ఉచ్చులు, ప్రమాదాలపై ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ ఉచ్చుల వల్ల మనుషులకు, జంతువులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం మరికొంత మంది వన్యప్రాణులను వేటాడేందుకు కరెంట్ తీగలను ఉచ్చులుగా అమరుస్తున్నారని అన్నారు. దీంతో గతంలో కాటారం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా గ్రేహౌండ్స్ కాని స్టేబుల్ ఆడే ప్రవీణ్ చనిపోయారని అన్నారు. నాలుగు రోజుల క్రితం భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామ శివారులో వ్యవసాయ భూమి వద్దకు వెళుతుండగా అడవి పందుల కోసం పెట్టిన విద్యుత్ తీగల వల్ల అదే గ్రామానికి చెందిన మేకల రవి చనిపోయారని అన్నారు. జిల్లాలో ఇటువంటి ఘటనలు జరిగిన నేపథ్యంలో రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదని అన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చితే, ఉపేక్షించేది లేదని, నిందితులపై కేసులు నమోదు చేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా కరెంటు వైర్లతో ఉ చ్చులు అమర్చితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఆగుల శివరామకృష్ణ కొన్ని సంవత్సరాల క్రితం బ్రెయిన్ ఆక్సిడెంట్ లో రెండు కాళ్లను కోల్పోయాడు. అతని భార్య, పిల్లలు రోడ్డున పడాల్సి వచ్చింది. అప్పటినుండి వారి కుటుంబం అనేక ఇబ్బందులు పడుతుంది. ఇటీవల శివరామకృష్ణ మహదేవపూర్ పట్టణానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతిని సంప్రదించి విషయం విన్నవించాడు. తనకు జీవనోపాధి కోసం సైకిల్ షాప్ పెట్టించాలని వేడుకున్నారు. అతని పరిస్థితి చూసి చెల్లించి పోయిన ఆయన మంగళవారం రూ.50,000తో అతనికి సైకిల్ షాప్ పెట్టించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాంబరాతి పోషన్న, జాయింట్ సెక్రెటరీ కొత్తపెల్లి రాజు, బీసీ సంఘం అధ్యక్షులు భీమనాథుని సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి వంటేరు చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రాజ భాను చంద్ర ప్రకాష్, రాష్ట్ర నాయకులు ఉప్పు సదాశివరావు, మనోహ ర్నాయక్, గౌరవ అధ్యక్షులు దేవా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర ప్రభాకర్, ఉప్పలయ్య హాజరయ్యారు. గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల సమస్యలు, సాధించిన విజయాలపై రాష్ట్ర అధ్యక్షులు వివరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు పాఠశాలలో నైట్ వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్



శాశ్వత అటెండర్ లేకపోవడం మూలంగా చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి నివేదించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి మండల రవీందర్రెడ్డి, ఆర్థిక కార్యదర్శి రఘుపతి, సీనియర్ నాయకులు, ప్రధానోపాధ్యాయులు సుమారు 65మంది పాల్గొన్నారు. అనంతరం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, బండి రవీందర్ లను పూలమాల శాలువాతో సన్మానించారు. అలాగే జిల్లా శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఎన్నికల అధికారి శ మనోహర్ నాయక్, ఎన్నికల పరిశీలకులు ఉప్పు సదాశివరావు తెలిపారు. జిల్లా శాఖ అధ్యక్షులుగా మండల రవీందర్రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్ బాబు, ఆర్థిక కార్యదర్శిగా రఘుపతి, గౌరవాధ్యక్షులుగా శ్రీ దేవ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా శ్రీ కె ప్రసాద్, ఎస్ అన్న పూర్ణ ఎన్నికయ్యారు.

సుప్రజ హాస్పిటల్ ఎండీ సాయం

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల బాబుగౌడ్ విధి నిర్వహణలో భాగంగా గత నెల 16న జకారంలో కారు బైక్ ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న హైదరాబాద్ ఎల్బీనగర్ చెందిన సుప్రజ హాస్పిటల్ ఎండీ సిగ విజయ్ కుమార్ గౌడ్ ములుగు వచ్చిన సందర్భంగా బాబుగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. కేజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



బెల్లం కొండా వెంకటేశ్వర్లుగౌడ్, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, కేజీ కేస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు.

'వారిపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-భూపాలపల్లి

ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో కొందరు ఉపాధ్యా యులు స్పౌస్ పాయింట్స్ని దుర్వినియోగం చేసి వారికి అనుకూ లమైన ప్రాంతాలను కోరుకున్నారన్నారని, దీంతో మిగతా ఉద్యోగులు నష్ట పోయారని, వారిపై చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ నాయకులు నక్క తిరుపతి మంగళవారం ప్రకటనలో కోరారు. ఇదే విషయంను పలుమార్లు జిల్లా విద్యాశాఖాధికారి కి లిఖిత పూర్వ కంగా ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రభు త్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసినా కూడా భర్త గానీ,భార్య గానీ పని చేసే బడికి లేదా దగ్గరి బడికి ఆప్షన్స్ ఇచ్చుకోవాలని చెప్పినా కొందరు పట్టించుకోలేదన్నారు. చర్యలు తీసుకోవాల్సిన జిల్లా విద్యా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.



బీజేపీ బైక్ ర్యాలీ...

నవతెలంగాణ-రేగొండ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలును ఎండగాడుతూ మంగళవారం రేగొండ, గోరుకొత్తపల్లి, శాయంపేట, మండలాల్లో బీజేపీ మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి రాజేందర్రెడ్డి, గడ్డం రమేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి , బీజేపి రాష్ట్ర నాయకులు వెన్నపల్లి పాపన్న హాజరై మాట్లాడారు. ముందుగా కోటంచ లక్ష్మీ నరసింహ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బైక్ ర్యాలీ పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. చేతకాని హామీలు ఇచ్చి మోసపూరిత కుట్రలు చేస్తూ కాంగ్రెస్ పక్షం గడుపు తున్నదని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు క్రమశిక్షణ కమిటీ సభ్యులు రాజమౌళిగౌడ్, పార్లమెంట్ కో కన్వీనర్ కన్వీనర్ ప్రసాద్రావు, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షు లు జగ్గయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిబ్ పాల్గొన్నారు.

విస్తృతంగా పోలీసుల తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

కొయ్యూరు ఎన్కౌంటర్కు నిరసనగా మావోయిస్టులు ఈనెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు మావోయిస్టుల వారోత్సవాల నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంగళవారం మహదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ ఆధ్వర్యంలో బొమ్మాపూర్ క్రాస్ రోడ్ వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు ఈ మధ్యకాలంలో ములుగు జిల్లాలో ఇద్దరు ఇన్ ఫార్మర్లను మావోయిస్టులు నరికి చంపిన వెంటనే మావోయిస్టులకు పోలీసులకు ఎన్కౌంటర్లు



జరిగాయి. ఏడుగురు మావోయిస్టులు మృతి చెందగా మరో విషాద సంఘటనలో ములుగు జిల్లా వాజేడు మండల ఎస్సై హరీష్ తన సర్వీస్ తుపాకితో కాల్చుకొని చనిపోయాడు. దీంతో ఇటు పోలీసు డిపార్ట్మెంట్లో, అటు మావోయిస్టుల్లో ఇటు ఇన్ఫార్మర్లలో ఆందోళన మొదలైంది.

'వర్గీకరణను అడ్డుకుంటే సహించం'

నవతెలంగాణ-మహదేవపూర్

ఎస్సీ వర్గీకరణలు అడ్డుకుంటే సహించేది లేదని, మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తరిమి కొడతామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ హెచ్చరించారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో వర్గీకరణ వ్యతిరేకుల దిష్టిబొమ్మతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రధాన చౌరస్తా గుండా శవయాత్ర చేపట్టారు. తెలంగాణలో తల దాచుకోవడానికి కూడా చోటు దొరక దని కొందరు మాలలు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వర్గీకరణకు సహకరించాలని కోరారు. ఇన్చార్జి దుర్గయ్య, ఎంఎస్పి మండల అధ్యక్షులు జిల్లెల నాగరాజు, ఎమ్మార్పీఎస్ మండల యువ సేన అధ్యక్షులు మం థని రవితేజ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కొయ్యల భాస్కర్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి లింగాల నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం సబ్స్టేషన్ పరిధిలో నేడు బుధవారం 33కేవీ లైను మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9:00గంటల నుండి 12గంటల వరకు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ప్రభుత్వ భూమికి పట్టాలివ్వాలి

నవతెలంగాణ-వేలేరు



వేలేరు మండలం కన్నారం గ్రామం హనుమకొండ జిల్లా పరిధి లోని 150 మంది రైతులు దున్నుకున్నటువంటి పంచరాయి భూమికి పట్టాలు ఇవ్వాలని గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓకి మంగళవారం వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా గ్రామీణ పేద సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పొన్నాల సమ్మయ్య మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ప్రభుత్వభూమిదున్నుకొని బతుకు తున్నటువంటి భూమికి పట్టా పాస్‌బుక్కులు ఇవ్వాలని, అలాగేవిద్యుత్ సౌకర్యం కల్పించాలని, రైతులకు రైతుబంధుతో పాటు పంట రుణాలు ఇవ్వాలని, గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల సమస్యలపై స్థానికంగా ఎమ్మార్వోకి, కలెక్టర్లకు, ప్రజాప్రతినిధులకు మెమోరండం ఇచ్చిన పట్టించుకోలేదు. ఇప్పటికైనా కొత్తగా వచ్చిన ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేశారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మొగిలిచర్ల వీరస్వామి, ఓపిడిఆర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మార్క వెంకటయ్య, వేలేరు మండల నాయకులు కామ్రేడ్ ఇజిగిరి రవీందర్, కామ్రేడ్ బొల్లం కనకయ్య, కామ్రేడ్ సింగారపు శాంత తదితరులు పాల్గొన్నారు.

జీవ పరిణామం అణువణువునా పరిణామమే

నవతెలంగాణ-ధర్మసాగర్



జీవపరిణామం అణువణువునా పరిమాణమమేనని జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కవిత దేవి అన్నారు. మంగళవారం జనవిజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో, జీవ పరిణామ సిద్ధాంత ప్రచార ఉద్య మంలో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో వైజ్ఞానిక సదస్సు ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమి టీ ప్రచురించిన చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని వెల్ల డించిన పోస్టర్లు ఉ పాధ్యా యులు ఆవిష్కరించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సురేష్ సమన్వ యకర్తగా వ్యవహరించిన సదస్సులో ఉపాధ్యాయులు పద్మజ, రాజమ్మ ,కిరణ్మయి, రామకష్ణ ,ప్రసన్నలు కణస్థాయి నుండి జీవుల స్థాయికి నికరంగా ఎలా జరిగిందని సత్యాన్ని విద్యార్థులకు ఉదాహరణలతో తెలియజేశారు.

హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలను నిలిపివేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ బుధవారం హనుమకొండ వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ర్యాలీని చేపట్టనున్నట్లు వరంగల్ మహా నగరానికి చెందిన హిందూ ధర్మ పరిరక్షణ సమితి ప్రతినిధులు ఏనుగొందుల రాజు, ప్రముఖ అడ్వకేట్ సముద్రాల కవిత, మిట్టపల్లి కపిల్ కుమార్ తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని సామా జగన్మోహన్ స్మారక భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సమావేశంలో హిందూసంస్థలు, దేవాలయాల కమిటీలు, ప్రతి హిందువు పాల్గొనాలని కోరారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు సీఎస్ఐ విద్యార్థులు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని సిఎస్ఐ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ సామ్‌జార్జ్ తెలిపారు. మండలం కాట్రపల్లి గ్రామంలోని సియస్ఐ ఉన్నత పాఠశాల వి ద్యార్థులు జరుపుల చందు నాయక్, వరుణ్ సందేశ్, అక్షయ్, రుత్విక, హాస్మిత, ప్రజ్వల్ కుమార్, గైడ్ టీచర్ రాజు నాయక్ సహకారంతో వైజ్ఞానిక ప్రదర్శనలో ఆరు ప్రాజెక్టులతో సత్తా చాటారు. జరుపుల చందు నాయక్ ప్రదర్శన మ్యాథ్స్ కేటగిరిలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెవరెండ్ సామ్‌జార్జ్ విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ కుమార్, రాజన్న, రాజు నాయక్, ప్రవళిక, శైలజ, బీజయ్, ఉమ, శృతి, మోనియ, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి పదవి కోసమే మాలల ఉద్యమం

నవతెలంగాణ-ధర్మసాగర్



చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మాలల ఉద్యమం ఎందుకు చేస్తున్నాడో తెలంగాణ ప్రజలకు తెలుసని, అతను తన మంత్రి పదవి స్వార్థం కోసమే తప్ప మాలల మీద ప్రేమతోకాదని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ అన్నారు.మంగళవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ వర్గీకరణ అనుకూలమని రాహుల్ గాంధీ,తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తే ఆపార్టీలో గెలిచిన ఎమ్మెల్యే లు వివేక్, నాగరా జులు పార్టీకి వ్యతిరేకంగా మాలల ఉద్యమం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో వంతదుపుల అవినాష్, ఎర్ర మధు, మైసా అనిల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ సైన్స్‌ఫేర్‌కి ఏకశిల విద్యార్థులు



నవతెలంగాణ-ఐనవోలు

హనుమకొండ జిల్లా విద్యా శాఖ నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్ స్పైర్, సైన్స్ ఫేర్ పోటీలలో ఐనవోలు మండలం, ఖమ్మం హైవేలోని ఏకశిల సిబిఎస్ఇ అండ్ స్టేట్ స్కూల్స్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ సైన్స్ ఫేర్ పోటీలకు ఎంపికయ్యారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డా. గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి విజేతలను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ వాతావరణంలో గాలి ఎలా వ్యాపించి ఉందో, మనిషి నిజ జీవితంలో సైన్సు కూడా అలా ఉందని, ఇది సైన్స్ అండ్ టెక్నాలజీ యుగమని, సైంటిఫిక్ కోణంలో విద్యనార్జించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం తేదీ 28 నుండి 30 నవంబర్ వరకు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్, సైన్స్ ఫేర్ పోటీలలో వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నుండి అనేక విభాగాలలో సుమారు ఐదు వందల ప్రాజెక్టులు పోటీ పడగా, రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ పోటీలకు ఎంపికైన ఏకశిల విద్యార్థిని కె. జెస్సి 8వ, తరగతి ప్రదర్శించిన ఎ గ్లోవ్ ఫర్ వుమెన్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్, జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లో 8వ తరగతికి చెందిన ఎస్. రీతిక సింపుల్ డ్రైనేజ్ సిస్టమ్ ప్రాజెక్ట్ తో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా, 10వ, తరగతికి చెందిన ఎ. సాయిరాం మ్యాతమెటికల్ మాడలింగ్ ప్రాజెక్ట్ తో జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో ద్వితీయ స్థానం సాధించారు.

ప్రిన్సిపాల్ ఎండి.బాబా ప్రసంగిస్తూ, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఆధునిక ప్రయోగశాలలు ఏర్పాటు చేసి, నిష్ణాతులైన అధ్యాపకులచే శాస్త్రీయ విధానాలని బోధింపచేస్తున్నామని, రాబోయే నవ భారతావనికి యువ సైంటిస్టులుగా తయారుచేయాలనే సంకల్పంతో ముందుకు వెల్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె. రవి కిరణ్, గైడ్ టీచర్స్ గుర్రం రమేష్, ఎస్. కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-దామెర

గ్రామీణ ప్రాంతాల్లోని పాడి రైతులు గోపాల మిత్రుల సేవ లను వినియోగించు కోవాలని దామెర పశు వైద్యాధికారి డాక్టర్ దీపిక అన్నారు. మండలంలోని తక్కలపాడు గ్రామంలో జిల్లా పశుగణాభివద్ధి సంస్థపశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో పశువుల ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపిక మాట్లా డుతూ పశువులు ఎదకు వచ్చినప్పుడు సకాలంలో కత్రిమ గర్భధారణ చేపిం చాలన్నారు. ఈ శిబిరంలో వి ఎల్ ఓ లక్ష్మణ్, గోపా లమిత్ర సూపర్వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాల మిత్రులు మధుకర్, సుమన్ గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాల్లో ఘనంగా నిర్వహించాలి

తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రజాపాలన విజయోత్సవాలలోభాగంగా యాదగిరిగుట్టలో ఘనం గా ప్రజాపాలన విజయోత్సవాలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు అనంతరం అడిషల్ కలెక్టర్ గంగాధర్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకుల తో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడాది పాలనలోనే రైతులకు 2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగ యువతకు 50 వేల ఉద్యోగాల కల్పన , రిజర్వేషన్ లెక్కలు తేలేందుకు కులగణన సర్వే పూర్తి , ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ పథకం మొదలవు ఆరు గ్యారంటీలు అమలు చేశామని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని పలు డెవలప్మెంట్ కార్యాక మాలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, ప్రారంభించారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన విజయోత్సవాలు

నవతెలంగాణ-పాలకుర్తి



బడుగు బలహీన వర్గాల అభివద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం కషి చేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో పాలకుర్తి ప్రజలు ఆదరించి, అభిమానించి నియోజకవర్గ ప్రతినిధిగా అసెంబ్లీకి పంపడం పట్ల కతజ్ఞతలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. ఏడాది ప్రజా పాలన తప్తినిచ్చిందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబాన్ని ఆదరించి,అత్యంత మెజార్టీతో గెలిపించాలని, ప్రజలు తమపై చూపించిన ప్రేమ అనురాగలను మరువలేనని, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో పురాషం అన్ని రంగాల్లో పురోగతిని సాధిస్తుందని తెలిపారు. ఏడాది ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి సాహసభ్యతమైన నిర్ణయాలు తీసుకోవడంతో ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని విమర్శించారు. పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. రాబోవు నాలుగేళ్లలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని, కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు.

ప్రజా పాలన స్ఫూర్తితో రావు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పంచాయతీలను కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జరగాని కుమారస్వామి గౌడ్, ధారావత్ సురేష్, నల్ల శ్రీరాములు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి ఏఎంసి వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరి కష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు ఆదినారాయణ, నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, గడ్డం యాక్ట్ సోమయ్య, అనుకొండ సంఘాల అధ్యక్షులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాజీపేట జంక్షన్ అభివృద్ధి పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రజా పాలన విజయోత్సవాలలో వేడుకల్లో భాగంగా హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బాలసముద్రంలో రూ.23.50లక్షలతో నిర్మించిన ఈఫిల్ టవర్ మరియు కాజీపేట జంక్షన్ వద్ద రూ. 28లక్షలతో జంక్షన్ సుందరికరణ పనులను ముఖ్య అతిథులుగా పాల్గొని మంగళవారం ప్రారభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , బాల్దీయ మేయర్ గుండు సుధారాణి , జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే. ఈ కార్యక్రమంలో 62 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ , 63 కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి, 47 డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, బంక సంపత్ ,గుంటి కుమార్,అజగార్,ఇప్ప శ్రీకాంత్,పోగుల సీను, మంతుర్తి బొంద్యాల్, దొంగల కుమార్, శివరాం, కూకట్ల రమేష్, రాజకుమార్, బైరబోయిన అశోక్, రాజేష్, రాము, భరత్, జిడబ్ల్యూఎంసి అధికారులు, సుశీల్, రాజవర్ధన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండుకు దీపాలంకరణ

నవతెలంగాణ-పాలకుర్తి

పంచాయతీలకే పరిమితమైన బస్టాండు కు ప్రజా పాలనలో ప్రాముఖ్యత సంచరించుకోవడంతో దీపాలంకరణతో వెలుగులు చిమ్ముతున్నాయి. పాలకుర్తి రాజీవ్ చౌరస్తాకే పరిమితమైన బస్సులు బస్టాండుకు వెళ్లాలని ప్రయాణికులు, వ్యాపారస్తులు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని కలిసి పలుమార్లు కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బస్సులు బస్టాండుకు వెళ్లాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించింది. ప్రజా పాలనలో బస్టాండును వినియో గంలోకి తీసుకురావడంతో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా బస్టాండును రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆర్టీసీ అధికారులు అలంకరిం చారు. ప్రయాణికులకు ఆర్టీసీ అందిస్తు న్న సేవలను స్టాల్స్ ద్వారా ప్రదర్శింప చేశా రు. ప్రజా పాలనలో విద్యుత్ దీపాలం కరణతో బస్టాండుకు కొత్త కళ వచ్చిందని పలువురు ప్రయాణికులు అభిప్రాయ పడుతున్నారు.

కాజీపేటలో వృద్ధుడిపై హత్యాయత్నం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాజీపేట డీజిల్ కాలనీలో నివాసం ఉంటున్న అలువాల మాలకొండయ్య సిమెంటు ఇటుకల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి దుకాణం మూసి ఇంటికి వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తి వెంట తెచ్చుకున్న కత్తితో అతనిపై విచక్షణారహితంగా దాడి చేయగా దాడిలో మాల కొండయ్య తీవ్ర గాయాల పాలయ్యారు. కుటుంబ సభ్యులు కొండయ్యను ఆసుపత్రికి తర లించగా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తును ప్రారంభించారు.

వీరుల మరణం వృథా కాదు

నవతెలంగాణ-హసన్‌పర్తి



వీరుల మరణం వృథా కాదని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బండి రజినీకుమార్ అన్నారు. మంగళ వారం మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజ్ శ్రీకాంతాచారీ 15వ వర్ధంతి సం దర్భంగా బండి రజనీకుమార్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఘ నంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరి చంద్రమోహన్, జట్టి రాజేందర్‌లు, కొమురయ్య ప్రశాంత్, తిరుపతి తదతరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి



హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రెండవ సారి నియమితులైన యండి అజీజ్ ఖాన్‌కు హసన్‌పర్తి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు హన్మకొండలోని ఆయన నివాసంలో మంగళవారం పూలబోకే అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అజీజ్ ఖాన్ మాట్లాడుతూ సీఎం రే వంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీలు ప్రజలకు అందే విధంగా చూడాలని కార్యకర్తలను కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బూర సారంగపాణి గౌడ్, బూర సురేందర్ గౌడ్, గాజాల గోవర్ధన్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లకురుమలచే ప్రజాభవన్ ముట్టడి

నవతెలంగాణ-నయీంనగర్



గొల్లకురుమలకు 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామని హామినిచ్చి మోసం చేస్తున్నందుకు నిరసనగా డిసెంబర్ 9న 'ప్రజాభవన్ ముట్టడి' కార్యక్రమాన్ని నిర్వహించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జీ.ఎం.పీ.ఎస్) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. హనుమకొండ రామ్ నగర్ ప్రైవేటు హాల్లో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షత వహించగా, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కాడబోయిన లింగయ్య షెపర్డ్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని కురుమ యాదవులు.గొర్రెల పెంపకందారుల అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేల దృష్టికి, పశుసంవర్ధక శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి దష్టికి, జిల్లా కలెక్టర్ల దష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని, అందుకే డిసెంబర్ 9న 'ప్రజా భవన్ ముట్టడి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టి సంవత్సరం గడిచిందని ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందని విమర్శించారు.

సమావేశంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ వి రమేష్, బండారి నారాయణ, సమ్మయ్య ,సాంబరాజు, పోటు రాజ్ కుమార్,పర్వతాలు,చేరాలు తదితరులు పాల్గొన్నారు.

9న ప్రజాభవన్ ముట్టడి : జీఎంపీఎస్

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు బైకాని ఐలేష్, కార్యదర్శి తిట్టబోయిన రమేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొల్ల కురుమల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐలేష్, రమేష్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో గొర్రెల యూనిట్ల కొరకు డీడీలు చెల్లించిన గొల్ల కురుమల అందరికీ గొర్రెల పంపిణీ ద్వారా నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని సంవత్సరం గడిచిన అమలు చేయలేదని అన్నారు. గొర్రెల కాపరులకు 10 లక్షల ఎక్స్గ్రేషియాతో పాటు ప్రమాదవశాత్తు మతి చెందిన గొర్రెలకు పదివేలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 9న గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజా భవన్ ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాజు, కుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ప్రజాభవన్ ముట్టడిని జయప్రదం చేయండి

బచ్చన్నపేట : గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమీటి సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు పాల్గొని మాట్లాడుతూ గొర్రెలమేకల పెంపకందారుల సంఘం జిల్లా కమీటి పిలుపుమేరకు బచ్చన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చెప్పటి అనంతరం డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రం అందించారు.అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గొల్లకూరుమలకు గతంలో రెండోవిడుత గొర్రెల పంపిణి కోసం డీడీలు తీసిన వారందరికి గొర్రెల పంపిణి చేస్తాము మీగిలి ఉన్న వారందరికి ఒకొక్కరికి రెండు లక్షల చొప్పున గొర్రెలు కొనుగోలు కోసం నగదు బదిలీ చేస్తానని, గొల్లకూ రుమలకు. గొర్రెలకు ప్రమాద బీమా పథకం, ప్రమాదవశాత్తు చనిపోయిన గొ ర్రెల కాపరులకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేసీయా, గొర్రెలు ప్రమాద వైశ్యాత్ చనిపోయిన గొర్రెలకు ఒక్కదానికి రూ.0 వేల రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లించాలన్నారు. ఈనెల 9న ప్రజాభవన్ ముట్టడికి రాష్ట్ర కమీటి పిలవు మేరకు భారీఎత్తున కదిలి రావా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

జఫర్‌గడ్ : గొల్ల కురుమల పరిష్కరించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎక్కల రాజ బీరయ్య అన్నారు. జిఎంపీఎస మండల కమీటి ఆధ్వర్యంలో మంగవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చెప్పటి, తహసీల్దార్ శంకరయ్య వినతిపత్రం ఇవ్వడం జరిగింది . మల్లాడతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గొల్లకూరుమలకు గతంలో రెండోవిడుత గొర్రెల పంపిణీ కోసం డిడిలు తీసిన వారందరికి గొర్రెల పంపిణీ చేస్తాము. మీగిలి ఉన్న వారందరికి ఒకొక్కరికి రెండు లక్షల చొప్పున గొర్రెలు కొనుగోలు కోసం నగదు బదిలీ చేస్తానని, రూ.10 లక్ష లు గొర్రెలు ప్రమాద చనిపోయిన గొర్రెలకు ఒక్కదానికి 10 వేల రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమీటి సభ్యులు బెల్లి అజయ్, మండల అధ్యక్షులు కత్తుల రాజు.మండల ఉపాధ్యక్షులు గజ్జి రాజు.మండలనాయకులు కె.రాజు. సభ్యులు కత్తుల రాజు లు పాల్గొన్నారు.

మనో సంకల్పం ముందు వైకల్యం అవరోధం కాదు

హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-నయీంనగర్

మనో సంకల్పం ముందు వైకల్యం అవరోధం కాదని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన్ లో జిల్లా మహిళలు పిల్లలు దివ్యాంగులు, వయో వద్దుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన జరిగింది.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం థీమ్ ఉద్దేశించి మాట్లాడుతూ వైకల్యం ఉన్నదని బాధ పడుతూ కూర్చోక భవిష్యత్ పై దష్టి సారించి జీవితాన్ని మలచుకోవాలని, వైకల్యం ఉండి ఉన్న స్థితి నుండి అత్యున్నత స్థితికి ఎదిగిన వారి జీవితాలను ఆదర్శంగా చేసుకొని భవిష్యత్ దిశగా పయనించాలని అన్నారు. దివ్యాంగులై జీవితంలో ఎదిగిన వారు మరో పది మందికి ఆదర్శంగా నిలవాలని, ఆ పది మంది మరో కొంతమందికి ఆదర్శమై సంఘటిత శక్తి ఎదగాలని ఆకాంక్షించారు, ఉన్నత విద్యను అభ్యసించిన వారు, ఉపాధి రంగాల్లో రాణించాలనుకునేవారు ఓబీఎంఎస్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునే వారు పోర్టల్ లో అప్లై చేసుకోవాలని, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగం పొందాలనుకునేవారు ఉపాధి శిక్షణ అధికారి పోర్టల్ లో సంప్రదించాలని, అర్హులైన మహిళా దివ్యాంగులు మహిళా శక్తి పథకాల ద్వారా రాణించాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సౌకర్యార్థం ప్రతి ప్రభుత్వ కార్యాలయంకు వచ్చినప్పుడు వారికి ర్యాంపు సౌకర్యం కల్పించాలన్నారు. బన్ను, మల్లికాంబ, స్పందన,అతిథి, వికాస్,లిటిల్ ఫ్లవర్స్ సంస్థల చిన్నారులు ప్రదర్శించిన నత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఇటీవల జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ బహుమతి ప్రదానోత్సవం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి, సర్దార్ దర్శన్ సింగ్, ఆర్డీడీ ఝాన్సి లక్ష్మి బాయి, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిఆర్డీఓ ఎం శ్రీనివాస్, ఏపిడి శ్రీనవాస రావు, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కే అనితారెడ్డి, ప్రముఖ కవి, విద్యా ఫౌండేషన్ చైర్మన్ బిల్ల మహేందర్, డాక్టర్ వెంకట్ రాం రెడ్డి, సిడిపివోలు విశ్వజ, స్వరూప, స్వాతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ,కార్యాలయ సూపరింటెండెంట్ జి లక్ష్మి కాంత్ రెడ్డి, ఎఫ్ఆర్వో రవి కష్ణ , ఇన్చార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, కళ్యాణి, సుమలత, అరుణ, స్వర్ణలత, దివ్యాంగుల జిల్లా కమిటీ బాధ్యులు డి.శ్రీనివాస్, ధనుంజయ్, కుంట రాజు, సంతోష్ రెడ్డి, సురేష్, అరుణ్ కుమార్,వనిత జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంట సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-దామెర



దామెర మండలంలోని పులుకుర్తి గ్రామ రైతు వేదికలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు సమగ్ర సస్యరక్షణ కిట్లు అందించారు. అనంతరం అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హానప్ప గౌడ్ పర్యవేక్షణలో గత మూడు మాసాల నుండి క్షేత్రస్థాయిలో పత్తి పంట నాటిన అప్పటినుండి పంట చేతికి వచ్చువరకు పాటించవలసిన సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్‌లు వెంకట్ రెడ్డి, బసవన్నప్ప వ్యవసాయ అధికారి రాకేష్, వ్యవసాయ విస్తరణాధికారి రామకష్ణ, రైతు సంఘం అధ్యక్షులు కే.లక్ష్మణ్, వేణుగోపాల్ మరియు రాంబాబు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులకు సమాజసేవ శిక్ష

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పోలీస్ కమీషనర్ వరంగల్ గారి ఆదేశాల మేరకు,కాజిపేట్ ట్రాఫిక్ పీస్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులు కాజిపేట్ ట్రాఫిక్ పోలీసులకు చిక్కడం తో రెండు రోజులు సమాజసేవ చేయాల్సిందిగా కోర్టు తీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే బండి ఏడుకొండలు, దండుగుల వెంకటేష్‌లు మద్యం సేవించి వాహనం నడుపుతూండగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వాహనదారులను కాజిపేట్ ట్రాఫిక్ పోలీసులు పరీక్షించగా వాహనదారులు పెద్ద స్థాయిలో మద్యం సేవించినట్లుగా నిర్ధారణ కావడంతో వారిని మంగళవారం రెండవ తరగతి కోర్టు న్యాయమూర్తి కె, రాజశేఖర్ రెడ్డి ఎదుట కాజిపేట్ ట్రాఫిక్‌కోర్ట్ కానిస్టేబుల్ బి.కుమార్ హాజరుపరచగా వాహనదారులు సేవించిన మద్యం మోతాదును పరిశీలించిన న్యాయమూర్తి మద్యం సేవించి వాహనం నడపడాన్ని నేరంగా పరిగణిస్తూ సదరు వాహనదారులను రెండు రోజులు సమాజసేవ చేయాల్సింది అని తీర్పు ఇవ్వడంతో. తీర్పును అనుసరించి స్థానిక కాజిపేట్ సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ఎదుట శిక్ష పడిన వాహదారులను హాజరు పరిచారు.

ఘనంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు జయంతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఘనంగా భారతరత్న డాక్టర్ రాజేంద్రప్రసాద్ 14వ జన్మదిన వేడుకలను మంగళవారం హంటర్ రోడ్డు న్యూ శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యందు డాక్టర్ రాజేందర్ ప్రసాద్ 140వ జయంతి నిర్వహించారు. విద్యా వికాస ప్రణా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశ భాషలను సంస్కృతి సాహిత్య అభివృద్ధి సంరక్షణ జరిగినప్పుడే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని భావించిన బోధించిన మహనీయులు భారతరత్న డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆదర్శ జీవితం దేశ వాసులకు బాల బాలికలకు స్ఫూర్తి ధైర్యం ఇవ్వగలవని ఫౌండేషన్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం సామాజికవేత్తలు కవితా రెడ్డి ఆజా రెడ్డి పిల్లలకు పండ్లను స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఆధ్యారెడ్డి జూనియర్ ఆర్టిస్టు తీరిక సమయంలో ఈ పాఠశాలలోనే ఉత్సాహవంతులైన పిల్లలకు కొన్ని డాన్స్ నటన నైపుణ్యాలు ఉచితంగా వారానికి ఒక క్లాసు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి స్కూలు హెచ్‌ఎం ఉప్పలయ్య ఫౌండేషన్ కార్యదర్శి శ్రీలత రెడ్డి, అధ్యాపకులు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

ఇద్దరు నేరస్తుల అరెస్టు రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట ఎస్ హెచ్ ఓ వై సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నవంబర్ తేదీ 22-2024 రోజున రాత్రి సమయంలో ప్రశాంత్ నగర్‌కు చెందినటువంటి దావకిషోర్ ఇంటిలో దొంగతనం జరిగి కాజీపేట పోలీస్స్టేషన్లో కేసు నమోదు కాగా అట్టి విషయంలో భాగంగా కాజీపేట పోలీసు వారు హైదరాబాద్కు చెందినటువంటి ఇద్దరు నేరస్తులు, సనా బేగం, సోహెల్ అను వారి ఇద్దరిని మంగళవారం రోజున దర్గా నందు అరెస్టు చేసి వారి వద్ద నుండి 23 తులాల బంగారం స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించారు. ఇట్టి కేసు దర్యాప్తులో పాల్గొన్న ఎస్సై నవీన్ కుమార్ , ఎస్సై లవన్ కుమార్ లను మరియు పోలీస్ కానిస్టేబుల్స్ భాస్కర్ , విష్ణు లను కాజీపేట ఎస్ హెచ్ ఓ వై.సుధాకర్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా ఇంటి అందు బంగారు ఆభరణాలను పెట్టుకొని బయటికి వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

నాణ్యమైన ధాన్యంకు మద్దతు ధరతోపాటు బోనస్

నవతెలంగాణ-నెక్కొండ



రైతులు పండించిన నాణ్యమైన ధాన్యంకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో గరిష్ట మద్దతు ధరతోపాటు సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తోందని మండలం ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ అన్నారు. నెక్కొండ మార్కెట్ యార్డులో భాగ్యలక్ష్మీ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఏఓ నాగరాజులతో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రిజిష్టర్లను పరిశీలించడంతోపాటు ధాన్యం రాశులను పరిశీలించి కేంద్రం నిర్వాహకులకు, రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించే ధాన్యంలో తేమ, తాలు, చెత్తా చెదారం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటే వెంటనే కొనుగోలు చేపడుతారన్నారు. తుఫాను కారణంగా వర్షం ప్రభావం ఉన్నందున రైతులు ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేసుకుని టార్పాలిన్లు కప్పుకోవాలన్నారు. తేమ శాతం 17 శాతం కన్నా తక్కువ ఉన్న ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జ్ కొంకాల సతీష్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓలు వసంత, రాజీవ్‌లోచన్, రఘుపతి, గ్రామైఖ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సర్వే నమోదును పరిశీలించిన ప్రత్యేకాధికారి అనురాధ

నెక్కొండ మండల పరిషత్ గ్రామపంచాయతీలో చేపడుతున్న సర్వే ఆన్‌లైన్ నమోదును మండల ప్రత్యేకాధికారి అనురాధ పరిశీలించారు. ఆన్‌లైన్‌లో తప్పులు దొర్లకుండా సకాలంలో సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డాటా ఆపరేటర్లకు సూచించారు. అధికారి వెంట ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎవో నాగరాజు, ఏఎస్ఓ హన్మంతు, కార్యదర్శి మహమూద్‌లు ఉన్నారు.

సీఎం కప్ క్రీడలపై సమావేశం

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండలంలో చేపట్టే సీఎం కప్ -2024 క్రీడల నిర్వాహణపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, పిఈటీలతో జరిగిన సన్నాహక సమావేశానికి మండల ప్రత్యేకాధికారి అనురాధ హజరై మాట్లాడారు. గ్రామస్థాయినుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులను సమాయాత్తం చేసి పోటీల్లో పాల్గొనేలా సంసిద్దులను చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఈనెల 6, 7 తేదీల్లో, మండలస్థాయిలో 8, 9 తేదిల్లో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈసమావేశంలో ఎంఈఓ రత్నమాల, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ కుటుంబానికి పెద్ది పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని దీక్షకుంట మాజీ ఎంపీటీసీ లింగాల అజయ్‌ను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి సంతాపం తెలిపారు. మాజీ ఎంపీటీసీ అజయ్ తండ్రి పెద్ద రాములు ఇటీవల మృతిచెందగా మృతుడికి సంతాపం ప్రకటించిన అజయ్ కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. పెద్ది వెంట జాటోతు రమేష్ నాయక్, కొమ్ము రమేష్‌యాదవ్, లావుడ్యా హరికిషన్‌నాయక్, దొనికెన సారంగం, జల్లి సురేష్, వెంకటరమణ, రవిలు అజయ్‌లను పరామర్శించారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ- కాశిబుగ్గ



నగరంలోని శ్రీమేధ కాలేజీ ఆధ్వర్యంలో మంగళవారం అబ్బాస్ ఫంక్షన్ హాల్ లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంతేజార్‌గంజ్ సీఐ షుకూర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా సన్మార్గంలో పయనించాలన్నారు. మానవ, బాలికల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై చాంద్ పాషా, సైబర్ క్రైమ్ అధికారి రవిరాజా, శ్రీమేధా, కళాశాల ప్రిన్సిపల్ వీరన్న గౌడ్, డైరెక్టర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తల మన్ననలు పొందిన విద్యార్థి వినయ్‌కుమార్

విద్యార్థి కి అభినందనల వెల్లువ..

నవతెలంగాణ-చెన్నారావుపేట



ఇటీవల ముంబైలోని నెహ్రూ సైన్స్ సెంటర్‌లో జరిగిన జాతీయ సైన్స్ సెమినార్-2024లో తెలంగాణ తరఫున "కృత్రిమ మేధస్సు - సంభావ్యతలు ఆందోళనలు" అనే అంశం పైన విద్యార్థి వినయ్ కుమార్ సెమినార్ ప్రజెంటేషన్ చేసి వేదిక మీద పలువురి శాస్త్రవేత్తల మన్ననలు పొందాడు. మంగళవారం లింగాపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సమావేశంలో వినయ్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, గ్రామ ప్రముఖులు, తోటి విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, సురేష్, ఇంద్ర కరుణాకర్ రెడ్డి, వీరస్వామి, పద్మ పరమేశ్వర్‌లు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణ ముగింపు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా మామునూర్ క్యాంప్ పోలీసు శిక్షణ కళాశాల లో ఎన్ సీసీ శిక్షణ మంగళవారం ముగిసింది. ఏటీసి (9) గ్రూప్ ద్వారా, తెలంగాణ లోని, అన్ని జిల్లాల నుంచి 411మంది, విద్యార్థిని, విద్యార్థులు 9 రోజుల పాటు, మౌళిక శిక్షణ క్యాంప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ కమాండర్ కల్నల్ మాట్లా డుతూ శారీరక, మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవడానికి ఫైరింగ్, పాయింట్ 2, రైఫిల్‌తో, డ్రిల్‌తో పాటు గెస్ట్ లెక్చర్లు, ఎన్ డీ ఆర్ ఎఫ్, ఫైరింగ్ డిపార్టుమెంట్, సైబర్ సెక్యూరిటీ, ట్రాఫిక్ రేగులేషన్,అంశాల్లో, సంబధిత అధికారులచే బోధన, ప్రణాళిక ప్రకారం ఆహార, విహార నియమాలు పాటిస్తూ, రిజిమెంటెల్ జీవిత మార్గంలో ప్రయా ణించుటని, ఎన్‌సీసీ, ఎబీసీ హోదా పొందటానికి ఈక్యాంప్ లో పాల్గొన్నారు. .ఈకార్యక్రమంలో క్యాంప్ కమాండర్ కల్నల్ ఎస్‌కేభాద్ర, డిప్యూటీ కమాం డర్ కల్నల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులు అన్ని రంగాలలో రాణించాలి

మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్

నవతెలంగాణ-నల్లబెల్లి



వికలాంగులు అన్ని రంగాలలో రాణించాలని నల్లబెల్లి మండల వికలాంగుల సంఘం పోరాట సమితి అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వికలాంగులు ఆత్మస్థైర్యాన్ని, మనోధైర్యాన్ని కోల్పోకుండా ప్రతిభా పాటవాలను బయట ప్రపంచానికి తెలిసే విధంగా ప్రదర్శించి ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాలలో స్థిరపడాలన్నారు. ఈకార్యక్రమంలో సామాజికవేత బట్టు సాంబయ్య, వికలాంగులు కాసర్ల సామరెడ్డి, అనుముల మల్లారెడ్డి, ఆవునూరి విజయ్, పీటర్, గుండాల రమేష్, రాజు, అరుణ, సునీల్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం..

నవతెలంగాణ-మహబూబాబాద్



పర్యావరణాన్ని పరిరక్షించుకుంటామని తన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటామని జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయం సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం ఐడీవోసీలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాల యంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి మురళీధర్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, కేవీరాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ఈఓ రామకష్ణ, గీతా, శారద, డీపీహెచ్‌వో మంగమ్మ, డీడీఎం సోమిత్, రాజ్‌కుమార్, కంప్యూటర్ అరుణ్, నీలిమ శ్వేత, సూపరిండెంట్ వాణి, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, డీపీఎం నీలోహన ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి పెద్దపీట: ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఆర్థికాభివృద్ధికి అధికంగా నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 18వ వార్డు పరిధిలోని స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొని స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి రుణ చెక్కులను పంపిణీ చేసి



అనంతరం మున్సిపల్ పారిశుధ్య కార్మికులను సన్మానించి సేఫ్టీ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమో హన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్, ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య, అజయ్ సారథి, వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, భూక్య శ్రీను, దండెబోయిన వెంకన్న , విజయమ్మ, కోడి శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, డీఈ ఉపేందర్, టీపీవో సాయిరాం, మేనేజర్ శ్రీధర్, మెప్మా డీఎంసీ విజయ, ఏఈ కుమార్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ కరుణాకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ క్రాంతి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా ప్రకటించాలి..







శంతన్ రామరాజు, తెలంగాణ ఉద్యమనాయకులు.

నవతెలంగాణ-మహబూబాబాద్

శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ అమరవీరుల దినోత్సవంగా ప్రకటించాలని తెలంగాణ ఉద్యమనాయకులు శంతన్ రామరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీకాంతాచారి 14వ. వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ కన్వీనర్ ధరమ్ సోత్ నారాయణ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో శంతన్ రామరాజు, న్యాయవాది దర్శనం రామకృష్ణ, గుగులోత్ రాములునాయక్‌లు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూల మాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో తొలిదశ మలిదశ ఉద్యమకారుడు గుంజే హన్మంతు, బంజెర వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతచారి వర్ధంతిని స్థానిక అమరవీరుల స్మారకస్థూపం వద్ద వివిధ పార్టీల అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి, కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీజేఎస్ రాష్ట్ర నాయకులు జి.మురళీ తారక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పానుగంటి రాధాకృష్ణ, ఎన్డీ మండల కార్యదర్శి జి.సక్రు, కాంగ్రెస్ నాయకులు కె.జగదీశ్, యాకుబ్ పాషా, బి.హతీరాం, ె క.సత్యం, గణేష్, పాషా, షఫీ, వీరాస్వామి తదితరులు ఉన్నారు.

కేసముద్రంరూరల్:

తెలంగాణ తొలి అమరుడు దాసోజు శ్రీకాంతాచారి 15 వ వర్ధంతిని పురస్కరించుకొని కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. జరిగింది. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు (గుగులోత్ దస్రునాయక్ జేఏసీ మాజీ అధ్యక్షులు మోడెం రవీందర్‌గౌడ్, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ భట్టు శ్రీను, విద్యార్థి, యువజన జేఏసీ పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు బాణాల నాగరాజు, కొలిపాక వెంకన్న, చిట్యాల వీరన్న, బాలు మోహన్, వేంనరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, సాంస్కృతిక విభాగం కళాకారుడు వంగాల అశోక్, గాండ్ల మలేందర్, సామల లక్ష్మీనారాయణ, వెంకటరమణ, నాగరబోయిన చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్:

మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ ప్రజలు మరువలేరని ఎస్‌టీయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. శ్రీకాంతాచారి 14 వ వర్ధంతిని పురస్కరించుకొని హరిపిరాల ఉన్నత పాఠశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమా లవేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎం.రవి, మధుకర్ రెడ్డి, రాజేశ్వర్, నారాయణ, కుమార్, సంపత్‌కుమార్, శంకర్, రవీందర్, తస్లీమా సుల్తానా, మహేందర్, సంపత్, ఆంజనేయులు, రాజు, చంద్రప్రకాష్, నిమ్మల రవి, మౌనిక సతీష్‌లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంతో పాటు బొద్దుగొండ, కొల్లాపురం, మచ్చర్ల గ్రామాలలోని ఐకెపి, పీఏసీఎస్, జీసీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అఖిలభారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ.. వరి ధాన్యం కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం చెప్పిన లెక్కల కంటే అదనంగా 300 గ్రాముల నుండి 700 గ్రాములు ఎక్కువ కాంట పెట్టడాన్ని వెంటనే ఆపాలన్నారు కొనుగోలు కేంద్రాలవద్ద పెట్టిన బ్యానర్లపై ఎన్ని కేజీలు కాంట వేయాలనేది నిర్దిష్టంగా రాయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)ఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ, గూడూరు, గంగారం మండలాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, అఖిల భారత రైతు కూలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లింగన్న, నాయకులు అడ్డూరి వెంకన్న, కొట్టెం వజ్జయ్య, కాడబోయి నరసయ్య, రామనాథం, యాకయ్య, కాడబోయిన వెంకన్నలు పాల్గొన్నారు.

పృథ్వీ యూత్ ఆధ్వర్యంలో చేయూత

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ -గూడూరు



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన అలువాల రాంబాబు, రంగ రవి లు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలకు మంగళవారం పృథ్వీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో పృథ్వీ యూత్ సభ్యులు ముత్యం శ్రీనివాస్, గోపగాని అశోక్, పుల్లూరి రాజు, బత్తుల రమేష్, కొయ్యిటి సుధాకర్ చిట్టిమల్ల ప్రవీణ్, చంద్రశేఖర్, అనిల్‌లు పాల్గొన్నారు.

వేణుగోపాల్ స్వామి యూత్ సభ్యుల చేయూత

రూ.86 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రానికి చెందిన పెండ్యాల సుమన్ గత అక్టోబర్ నెలలో అనారోగ్య కారణంగా మరణించగా మండల కేంద్రంలోని గుడివాడకు చెందిన వేణు గోపాల స్వామి యూత్ సభ్యులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. మృతుడు సుమన్‌కు మూడు సంవత్సరాల కూతురు ఉంది. ఈక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు మానవత్వంతో ఎవరికి తోచిన సహాయం చేసి పాప పేరిట పోస్ట్ ఆఫీస్ లో శ్రీ ద్య పేరు మీద సుకన్య సమృద్ధి యోజన పథకంలో రూ.86 వేలు జమ చేసి బాండ్ పేపర్‌ను కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో వేణుగోపాల్ స్వామి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు..

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఈనెల 12న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు అన్నారు. మంగళవారం చెన్నారావుపేట ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి బీఆర్‌టీయూ గోనే యువరాజు హాజరై మాట్లాడారు. ఆశాల సమస్యల పరిష్కారానికి ఈనెల 12న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆశాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్‌టీయూ డివిజన్ నాయకులు తడిగొప్పుల రణధీష్, సాలమ్మ, మాధవి, వసుమతి, రాధిక, ప్రేమలత రేణుక, కరుణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితే విజయం మీసొంతమవుతుంది

విద్యార్థినిలకు అభినందనలు

నవతెలంగాణ-పర్వతగిరి

కష్టపడితే విజయం మీ స్వంతం అవుతుందని టీఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి.అపర్ణ అన్నారు. మండల కేంద్రం లో ఇటీవల నిర్వహించిన మండల స్థాయి గణిత పోటీల్లో రాణించిన సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినులను ఆమె అభినందించారు. టిఎంఎఫ్ ఆధ్వర్యంలో గణిత టాలెంట్ టెస్ట్ మండల స్థాయి వ్యాసరచన పోటీ జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి నందు ఈ నెల 2 న నిర్వహించారు. ఈ పోటీలో పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినులు పల్లవి, కీర్తన, ఝాన్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొంది జిల్లా స్థాయి పోటీలకు అర్హత పొందారు. విద్యార్థినులను గణిత ఉపాధ్యాయురాలు ఉషను, ప్రిన్సిపల్ అపర్ణ, అధ్యాపక బృందం అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థానాలను పొందాలని భావించిన ప్రతిఒక్కరూ కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగులకు చేయూతగా ఎస్ఆర్ఆర్ అధినేత

బ్యాటరీ సైకిళ్లు పంపిణీ..

నవతెలంగాణ-రాయపర్తి



అంగవైకల్యంతో బాధపడుతున్న వికలాంగులకు ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బ్యాటరీ సైకిళ్లను అందజేస్తూ చేయూత నందిస్తున్నారు. మంగళవారం నలుగురు వికలాంగులకు బ్యాటరీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి వారి కష్టసుఖాల్లో పాల్గొంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, తెలంగాణ ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్, సాయికిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పెద్ది పరామర్శ

రూ.5 వేలు నిత్యవసర సరుకులు అందజేత..

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రానికి చెందిన వర్దంతి రాజు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు .అనంతరం మతుని కుటుంబానికి మనోధైర్యం కల్పించి రూ.5000 పాటు, క్వింటా బియ్యం, టిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్నే వెంకన్న, తూటి శ్రీనివాస్, కంది కృష్ణ చైతన్యరెడ్డి, మాజీ సర్పంచ్‌లు హంస విజయరామరాజు, కుండే మల్లయ్య, అనుముల కుమారస్వామి, మహమ్మద్ రఫీ, జున్నూతుల మహేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరేందర్, అడుప అశోక్ తదితరులు ఉన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-నెక్కొండ

దిగుబడులు రాక, అప్పులు తీర్చలేక రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నెక్కొండ మండలం దీక్షకుంటలో జరిగింది. గ్రామస్థులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మండలంలోని దీక్షకుంటకు చెందిన తోట సంపత్(47) తను సాగు చేసిన వ్యవసాయపంటల్లో ఆశించిన దిగుబడులు రాకపోవడంతోపాటు పంటలకు చేసిన అప్పులతోపాటు మరికొన్ని అప్పులు తీర్చలేక మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంపత్‌ను ఆసుపత్రికి తరలించేలోగా మృతిచెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. భార్య తోట స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టంకు తరలించినట్లు చెప్పారు. మృతుడికి ముగ్గురు కుమారులు, భార్య ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఎండీ యాకూబ్ సతీమణి వలంబి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముడుపు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌లు మాచర్ల స్వప్న వీరేష్, చేటుపల్లి, ఉమారాణి, సోమయ్య, ముఖ్య నాయకులు ముడుపు వెంకటరెడ్డి, చీకటి సోమయ్య, మయూరి వెంకన్న మాచర్ల, చీకటి వెంకన్న, పబ్బాల మల్లయ్య, ఎండి అబ్దుల్లా, కుంట కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 15న జరిగే దీక్షను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కురవి :



రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు పంట రుణమాఫీ చేయాలని కోరుతూ ఉమ్మడి కురవి మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంటర్‌లో డిసెంబర్ 15న శాంతియుతంగా చేపడుతున్న దీక్షకు రుణమాఫీ కాని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దళిత రైతు బేతమళ్ళ సహదేవ్ కోరారు. మంగళవారం కురవి మండల కేంద్రంలో రుణమాఫీ కాని బాధిత రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సహదేవ్ మాట్లాడుతూ డిసెంబర్ 15న జరిగే దీక్షకు రుణమాఫీ కాని బాధిత రైతులు స్వచ్ఛంధంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో రుణమాఫీ కాని బాధిత రైతులు దొంగళి నర్సయ్య, తేజావత్ భోజనాయక్, అల్లూరి కిషోర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి: ఎంఈవో

నవతెలంగాణ-పెద్దవంగర:



వికలాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రానికి చెందిన వికలాంగులకు మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దివ్యాంగులు తమలో ఉన్న వైకల్యం గురించి ఆలోచించకుండా తమలో ఉన్న నైపుణ్యాలను, ప్రావీణ్యతను వెలికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో పులుగుజ్జ రామచంద్రు, శివ, సాయి రిషిత, వెంకటయ్య, ఉపాధ్యాయులు కవిరాజు, సదయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆస్పత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-తొర్రూరు



డివిజన్ కేంద్రమైన తొర్రూరులో 30 పడకలతో కొనసాగుతున్న ప్రభుత్వ ఆస్పత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు. పీవైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం తొర్రూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆ సంఘం నాయకులు సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ తొర్రూరు 100 పడకలఆస్పత్రికి సంబంధించిన వైద్య సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో తీసుకురావాలని ఆయన కోరారు. ఈసమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర నాయకులు బంగారు శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి ధారావత్ సంతోష్, మురళీ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

హోప్‌స్టెప్స్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

డీఎస్పీ తిరుపతిరావు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబుబాబాద్ కేంద్రానికి చెందిన హోప్ స్టెప్స్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని డీఎస్పీ తిరుపతిరావు కొనియాడారు. మంగళవారం సంస్థ ఆధ్వర్యంలో గార్ల మండలానికి చెందిన దివ్యాంగ బాలికైన గ్రేష్మకు వీల్ చైర్ అందించారు. పుట్టుకతోనే వికలాంగురాలైన గ్రీష్మ కుటుంబ సభ్యులు ఫౌండేషన్‌ను సంప్రదించగా వారు దాత అయినటువంటి హైదరాబాద్ కు చెందిన మాస్టర్ వీవీ సుజిత్, వివి సురక్ష , డి.ధార్షిక్ లు స్పందించి హోప్ స్టెప్ ఫౌండేషన్ వారు డిఎస్పీ తిరుపతిరావు చేతులమిదిగా వీల్ చైర్‌ను అందించారు. ఈకార్యక్రమంలొ రూరల్ సీఐ సర్వయ్య రూరల్ ఎస్సై దీపిక, ఎస్పీ పీఆర్‌వో కుశల్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్, సభ్యులు దుగ్గి రమేష్, బానోత్ నూతన్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

రైతులు విత్తనాల ఎంపిక, కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.విజయ నిర్మల కొన్ని ముఖ్యమైన అంశాలను మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అందులో విత్తనాల ఎంపిక పంటల దిగుబడిలో కీలకమైనదని, సరైన విత్తనాలను ఎంపిక చేయడం ద్వారా అధిక, నాణ్యమైన దిగుబడిని పొందవచ్చని తెలిపారు. విత్తనాలు కొనుగోలులో దుకాణదారుని అడ్రస్, లైసెన్సు బిల్లు తీసుకోవాలని సూచించారు. గ్రామాలకు వచ్చే నకిలీ విక్రయ దారుల నుంచి విత్తనాలు కొనుగోలు చేయరాదన్నారు.

సంకల్పానికి వైకల్యం అడ్డుకాదు

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర:

దఢమైన సంకల్పం ఉంటే వైకల్యం అడ్డుకాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, డీపీఎం నళిని నారాయణలు అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం వికలాంగుల ఇన్‌ఛార్జ్ శివరాత్రి సుగుణమ్మతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దివ్యాంగులను ఆదరించి, చేయూతనందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎం రమణాచారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, వికలాంగుల మండల అధ్యక్షుడు శోభన్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జలగం ప్రభాకర్, సీసీ సుధాకర్, పద్మ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ. జాన్ తదితరులు పాల్గొన్నారు.

